కోప్రాన్ పెద్దసైజు	రు. 2-2-0
కోప్రాన్ మీడియంసైజు	రు. 1-2-0
టెండర్ గం	రు. 1-2-0
కోప్రాన్ తెలుపు	రు. 1-2-0

మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు :
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ,
ఆర్మీనియన్ స్ట్రీట్,
మద్రాసు.

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

౩౦౦౦ 26

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 13-10-1944 No 157

త్వరలోనే నూతన కార్యక్రమం

మహాత్ముడు దేశీయులకు సూచించును

సయ్యద్ మహమ్మదు విడుదలపై లండన్ భారతవర్గాల అభిప్రాయాలు

కాన్పూరు, అక్టోబరు 11: త్వరలోనే దేశమునకు నూతనకార్యక్రమము సూచించవిషయమై మహాత్ముడు ఆలోచించుచున్నారు, అని నం॥ రా॥ల కాంగ్రెస్ నాయకులు సమావేశములో నుపన్యసించుచు శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ప్రకటించెను.

నూతన నిర్మాణ కార్యక్రమములను సూచించు ప్రణాళికలు తెక్కలకు మిక్కిలిగా సేవాగ్రాము చేరుచుండెనని ఆమె చెప్పెను.

ఇంత కొద్దికాలములో, యెక్కువ ప్రయత్నము లేకుండ కస్తూరిబాయ్ స్మారకనిధికి కావలసిన ధనము సంపాదించి చాలయెక్కువ ధనము చేకూరుట ల్ల భారతప్రజలకు మహాత్ముని యందున్న భక్తి విశ్వాసములు కేవలో ప్పమ్మరుచుండెనియు, మహాత్ముని పలు బక్షితస్థితి భోయెనని కొన్ని విదేశపత్రికలు వ్రాసిన వ్రాతలు కేవము అబద్ధమని ఋజువగుచుండెనియు ఆమె చెప్పెను.

కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల అభిప్రాయాలు

సయ్యదు మహమ్మదుగారు నేడో రేపో గాంధీజీకి నివేదిస్తారు

బొంబాయి, అక్టోబరు 11: గాంధీ మహాత్ముని దర్శనం చేసుకోవడానికై డాక్టర్ సయ్యదు మహమ్మదుగారు రేపు గురువారం మధ్యాహ్నం ఇక్కడనుంచి వర్ధాకు బయలుదేరబోతున్నారు. దేశములోని వర్తమాన రాజకీయ పరిస్థితి గురించి, ప్రతిష్టభనాపిష్కారానికి మహాత్ము డవలంబించిన చర్యలనుగురించి డిల్లీనుండి వస్తున్న కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు ఎవరెవరు ఎలా ఎలా అభిప్రాయపడుతున్నదీ మహమ్మదుగారు మహాత్మునికి సవివరంగా ఎరుకపరుస్తారు.

ధీని భావమేమి?

లక్నో, అక్టోబరు 10: స్థానిక కాంగ్రెస్ వర్గములవారు డా॥ సయ్యదు మహమ్మద్ గారి విడుదలకు సంతసించుచున్నారు. ఐనను, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసభ్యులు విడుదలచేయబడరని కామన్స సభలో ఇండియా మంత్రి స్పష్టముగా, నిర్ద్వంద్వముగా ప్రకటించిన వెంటనే జరిగిన ఈ విడుదల అంతరార్థమును గ్రహింపలేక తికమక పడుచున్నారు.

వర్కింగ్ కమిటీ సభ్యులను ఒక్కవెంట నొకరిని విడుదలచేయ ఇండియాప్రభుత్వం వారు నిశ్చయించిరని వార్తవచ్చినది డా. మహమ్మదు విడుదల ఈ నిర్ణయ ఫలితమా యని యిచ్చట ప్రశ్నించుచున్నారు. ఈ వార్త దృఢపడక పోయినను వర్కింగ్ కమిటీ సభ్యుల విడుదల కాంగ్రెస్-లీగ సభ్యులకు మరింత తోడ్పడునను ఆశలు రేకెత్తినవి.

పార్లమెంటులోని భారతమిత్రుల ఆకాంక్ష

లండను, అక్టోబరు 11: కాంగ్రెసు కార్యకర్తసభ్యుడైన డాక్టరు సయ్యద్ మహమ్మదుగారి విడుదలను భారతదేశపట పాతభూతిగల పార్లమెంటు సభ్యులు బహుశ్రద్ధగానూ, జాగ్రత్తగానూ పరికిస్తున్నారు. ఆలస్యమయితే అయినదిగాని, భారతప్రజాభిప్రాయంయొక్కా, విదేశప్రజాభిప్రాయంయొక్కా ఒత్తిడికి ప్రభుత్వంవారు లొంగిపోతున్నారనటకు ఇది సభిళనంగా వున్నదని పార్లియం డోలీ, పోర్టర్సుగార్లు చెల్లించారు.

డోలీగారు ఇంకా ఇలా అన్నారు: "1942 ఆగస్టులో తొమ్మిదిమంది పాలియినప్పటినుంచి కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల హృదయాల్లో ఎలాటి ఎలాటి భావాలు విహరిస్తూ వచ్చాయో వారి సహచరుడైన మహమ్మదు గారినుండి నేను విందలుస్తున్నాను; వినగలమని ఆశిస్తున్నాను కూడ. అహమ్మదు నగరు మిలిటరి కోటలో ఏమేమి జరుగుతున్నదో, ఎలాఎలా జరుగుతున్నదో మహమ్మదుగారు ప్రపంచానికి చాటడానికి సిద్ధంగా వున్నప్పుడు, తదితర కార్యవర్గసభ్యుల విడుదలను గురించి గతవారం అమెరికారు కామన్సులో చేసిన ప్రకటనధోరణి కుద్ధ అసదర్భంగా కనిపిస్తున్నది. సయ్యదు మహమ్మదుగారి వెనుక వెంటనే నెహ్రూగా, ఆజాదుగార్లూ, తదితర కార్యవర్గ సభ్యులూ కూడా త్వరలోనే తప్పక విడుదల అవుతారని మేము ఆశిస్తున్నాము."

మహాత్ముని కృతజ్ఞత

వార్ధా, అక్టోబరు 11: గాంధిమహాత్ముడు పత్రికలకు ఈ క్రిందిప్రకటన గావించుచున్నాడు: "ప్రపంచ మంతటినుండియు నా జన్మదినోత్సవాభినందన సందేశములు లెక్కకు మిక్కిలిగా వచ్చినవి. ఇంకను వచ్చుచున్నవి. ఈ సందేశము లందినట్లు ప్రతిదానికి వేర లేఖలు వ్రాయుట వీలుకాని పని. నా ఆయురారోగ్యైశ్వర్యములు కోరుచు సందేశములుంపిన అందరికి పత్రికాముఖమున కృతజ్ఞత దెలుపుచున్నాను."

ఆ. ప్రె

డా॥ రాజేంద్రప్రసాద్ ఆరోగ్యము

బీహారుప్రభుత్వ ప్రకటన

పాట్నా, అక్టోబరు 11: బీహారు ప్రభుత్వమువారు ఈ క్రిందిప్రకటన గావించుచున్నారు:

డా॥ రాజేంద్రప్రసాదు ఆరోగ్యము విషయమై వచ్చిన కట్టుకథపటి నిజానిజాలు వల్ల ఈ క్రిందిసంగతులు తెలియుచున్నవి. చాలకాలమునుండి యు ఆయన ఉబ్బసంవల్ల బాధపడుచున్నాడను విషయము అందరికిని తెలిసియే యున్నది. సెప్టెంబరు నాలుగులో పొడి గుక్కతో ఈ వ్యాధి ఆయనకు తిరగబడినదని సూచించు. ఇప్పుడు ఆయనస్థితి చాల అభివృద్ధిలోనికి వచ్చినది. కాని యింకను వ్యాధి పూర్తిగా నయమగలేదు. మొత్తమీద ఆయన ఆరోగ్యం సంతృప్తికరంగా నున్నది.

(యు. ప్రె)

అంతర్జాతీయ వ్యాపారస్థుల సభ

అమెరికాకు భారతరాయబార వర్గము

బొంబాయి, అక్టోబరు 11: అమెరికా యందలి ముఖ్యవాణిజ్యకర్తల యాజమాన్యమున ఇట్లాంటిక్ సిటీలో బహుశః ఈ సంవత్సరము నవంబరు 10 తేదీనుండి 19 తేదీ వరకు ఒక అంతర్జాతీయ వ్యాపారస్థుల సభ జరుగనున్నది.

ఈ సభలో పాల్గొనవలసినదని అమెరికా వ్యాపారస్థుల సంస్థవారు భారతదేశమునకు ఆహ్వానము పంపిరి. ఈ ఆహ్వానము ననుసరించి, 6 గురు ప్రతినిధులతోను అర్గురు సలహాదారులతోను కూడిన ఒక రాయబార వర్గమును పంప భారతవాణిజ్య మహామండలివారు నిశ్చయించిరి. ఈరాయబారవర్గమునకు సర్ చున్నీలాల్ మెహతాగారు నాయకుడుగాను, జి. ఎల్. మెహతాగారు ఉపనాయకుడుగాను వుందురు

(యు. ప్రె)

లాహోరు, అక్టోబరు 11: ట్రిబ్యూను పత్రిక సంపాదకులుగ ఎ. సుబహ్మణ్యంగారి పనిని చాలించుచు ట్రస్టీసుబోర్డువారు తీర్మానించిరి. అదిగాక సంపాదకులుగ నుండిన కాశీనాథ్ రాయ్ గారిని తిరిగి సంపాదకులుగ నియమించిరి.

రక్షరక్ష మహాప్రభో!

(హిందుస్థాన్ టైమ్సు సౌజన్యంతో)

బ్రిటను అమెరికాలకు అఖండహిందూస్థాన్ రాయబారవర్గము

న్యూఢిల్లీ, అక్టోబరు 11: భారతదేశము అవిభాజ్యమను విషయమునుగ్రహించుటకు బ్రిటిషు, అమెరికాలకు అఖండహిందూస్థాన్ రాయబారవర్గమును పంపనున్నామనుం జరుగుచున్నట్లు తెలియుచున్నది. ఈ రాయబారవర్గము అఖండహిందూస్థాన్ నాయకుల సభ పక్షమున పంపబడును. దీనిలో హిందూ మెజారటీ రాష్ట్రములకు ఒకొక్క ప్రతినిధి చొప్పునను ముస్లిమ్ మెజారటీ రాష్ట్రములకు యిద్దరు ప్రతినిధులు చొప్పునను వుందురు.

ఖండాంతరములలో సైనిక స్థావరములు

అమెరికా వశమునందే యుండవలెను

గవర్నరు బ్రిక్కరు హెచ్చరిక

న్యూయార్కు, అక్టోబరు 11: అమెరికా ఉపాధ్యక్షుడు పదవికి రిపబ్లికనుపార్టీ అభ్యర్థిగా పోటీచేయుచున్న గవర్నరు బ్రిక్కరుగారు నేడు బ్రెమర్టనులో ఉపన్యసింపవలసియుండెను. ఈ ఉపన్యాసపాఠము ముందుగా జారీ యీయబడినది. ఈ ఉపన్యాసములో "అమెరికా సం॥ రా॥ల వారు తమ సహోద్దులు కావలబలీయములను సైనిక స్థావరములు కలిగియుండవలెను" అని ఆయన చెప్పుచున్నాడు. క్రొత్తగా సంపాదింపబడిన అమెరికను స్థావరములను యితరుల వశముచేయు మైత్రీమాత్రముపనికి రాదని ఆయన చెప్పెను. "స్థావరములకైనను పుత్రరత్నములు తమ ప్రాణముల నర్పించినో ఆస్థావరములను ప్రభుత్వము వారు యితరులకు అప్పగించుట తగదు. ఇవి అమెరికాచేతిలో నుండుట ప్రపంచశాంతికిని భద్రతకును అవసరము. మా మిత్రులు ఈ యుద్ధములో మనకును విశ్వసించిరి. సైనిక స్థావరముల విషయమునగూడ వారు మనలను విశ్వసింపవలసియున్నది. ఎందువల్ల ననగా ప్రపంచభద్రత విషయమున స్వతంత్రజాతులవారందరు కలిసి, అందరిని అంగీకారమగు ఒకవిధానము తయారు చేయగలరు. ఈ విధానము ననుసరించి ప్రపంచభద్రతను కాపాడవలసిన బాధ్యత అమెరికాపై నున్నది. ఇందుకుగాను ఈ స్థావరములు అమెరికాకు అవసరము.

డుడూమా స్కీము

ఒరిస్సాస్వరాజ్యపక్షసభ్యుల తీర్మానం

కలకత్తా, అక్టోబరు 11: మాజీ మంత్రి పండిట్ గోదావరిస్ మిశ్రగారి అధ్యక్షతక్రింద ఒరిస్సా స్వరాజ్యపక్ష సమావేశం జరిగింది. డుమూమా హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము అచరణవిషయంలో జయపూర్ మహారాజుగారికీ, మద్రాసు ప్రభుత్వానికీ మధ్య కుదిరిన ఒడంబడికను రద్దుచేసినందుకు సభ్యులు ఒరిస్సాప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు.

మద్రాసుప్రభుత్వము, ఒరిస్సాప్రభుత్వము సమానబాధ్యతతో ఆచరిస్తేనే తప్ప ఈ స్కీమువల్ల ఒరిస్సాకు ఎట్టి ప్రయోజనమూ చేకూరదని స్వరాజ్యపక్షసభ్యుల అభిప్రాయం.

ఒకగొప్పజాతిగా నిర్మించవలెను

పోలాండు విషయమై రూజ్‌వెల్టు ఆశయం

మాస్కోనుండి పోలాండు ప్రధానికి ఆహ్వానం

వాషింగ్టన్, అక్టోబరు 11: రూజ్‌వెల్టు అధ్యక్షుడు ఒక ప్రకటనగావిస్తూ పోలాండును ఒక గొప్పదారిగా దక్షుక తిరిగి నిర్మించాలనియు, ప్రపంచాభిప్రాయం ఆలస్యమైనదే ఐనను స్తున్నదనియు పోలిష్ అమెరికన్ నాయకులతో చెప్పారు.

పోలెండులోని వ్యవహారాల విషయమై ఎవరికినీ సరియైన సమాచారాలు తెలియకున్నవి. నేను అధ్యక్షుడుగా నున్నప్పటికీ నాకు సయితము పూర్తిగా తెలియదు. ప్రపంచశాంతిస్థాపనకు స్వతంత్రమైన ఒక కొత్తపోలెండు అవసరమని వారు నుడివిరి.

పోలాండుప్రధానికి ఆహ్వానం

లండన్, అక్టోబరు 11: స్టాలిన్ చ్చాల్ గార్ల మధ్య జరుగుచున్న సంభాషణలలో పాల్గొనటానికి పోలిషు ప్రధాన మంత్రి స్టానిస్లావు మికోలాజిక్‌గారు ఆహ్వానాన్ని అంగీకరించినట్లు లండనులోని పోలిష్ వర్గాలవారు దెలుపుతున్నారు. వారు మాస్కోకు వెంటనే బయల్దేరనున్నారనిన్నీ, ఆయనతో జాతీయ సంఘాధ్యక్షుడు యం. స్టానిస్లావుగ్రాబ్‌స్కి, పోలెండు విదేశాంగమంత్రి రోమర్‌గార్లు యింకా బహుశా మరికొందరు యితర మంత్రులుకూడా వెళ్లారనిన్నీ తెలుస్తున్నది. పోలిష్ ప్రధాని వెనుక రెండువేలమంది పోలిష్ వర్గాలు స్టాలిన్-రితోను, పోలిష్ జాతీయకమిటీ సభ్యులతోను మాట్లాడుటకు మాస్కో వెళ్లియుండెను. ఆయన తన ప్రభుత్వంతో ఆలోచించుటకు తిరిగి లండన్ వచ్చాడు. వార్సా స్వేచ్ఛపొందినమీదట అక్కడ అన్నిపార్టీల ప్రభుత్వం ఏర్పరుచుటకు కొన్నిసూచనలు తయారుచేసి వాటిని అక్కడు మాస్కోకు తరువాత పంపెను. ఆ సూచనలకు మాస్కోనుండి ఎట్టి ప్రత్యుత్తరమును యింతవరకు రాకపోయినను, పోలిష్ సమస్యల పరిష్కార విషయంలో మాస్కో పూర్తిగా ప్రతికూలంగా లేదనిమాత్రం నమ్మబడుచున్నది. పోలిష్ సోషలిస్టుపార్టీ రష్యన్ కోకలకు అంతగా విముఖంగా లేకున్నది. పోలెండుప్రధాని మికోలాజిక్‌గారి విషయంలో మాస్కో వర్గాలవారు కొంత అభిమానంతోనే ఉన్నారు. సోవియటు పత్రికలుగాని, లుబిన్ కమిటీగాని ఆతనిని ఎప్పుడూ నిందించలేదు.

పోలిష్ క్యాబినెట్ సమావేశం

సోవియట్ ప్రభుత్వంతో పోలిష్ ప్రధాని మికోలాజిక్‌గారు ఏ విధమైన ఒడంబడిక చేసుకొన్నను, వాటిని బలపరుచునట్లు పోలిష్ క్యాబినెట్ నిన్న రాత్రి ప్రత్యేక సభలో వాగ్దానం గావించెను.

సంభాషణలు

లండన్, అక్టోబరు 10: మార్షల్ స్టాలిన్‌గారు నిన్న రాత్రి చ్చాల్ గారవార్థం ఒసగిన విందు ముగిసిన తర్వాత ఈడెన్ మాలాటోవుగార్లు సంభాషణలు సాగించి మళ్లీ ఉదయమంతా చర్చలు జరిపిరి.

మంగళవారం విందులో మార్షలు స్టాలిన్‌గారు ప్రసంగిస్తూ మిత్రమండలి ప్రపంచ శాంతిస్థాపనకు సిద్ధంగానుండి శాంతి సమయంలో పరరాజ్యాల దండయాత్ర నెదుర్కొనుటకు తగినంత సైన్య బలంకూడా నుంచుకోవాలనిన్నీ, డంబర్టన్ ఓక్సు సమావేశం సర్వహింసిన పనిని వారు మెచ్చుకొంటూ బ్రిటను అమెరికా దేశాలు యుద్ధసన్నాహ ప్రయత్నాలను మిక్కిలి ప్రశంసించిరి.

చ్చాల్‌గారు మాట్లాడుతూ సోవియటు బలాలు ప్రదర్శిస్తూ ఉన్న సాహసమునూ, మార్షల్ స్టాలిన్ సామర్థ్యమును విశేషముగా మెచ్చుకొని యుద్ధనిర్వహణ విషయంలో బ్రిటిషువారితో డ్వాటును స్టాలిన్‌గారు ప్రశంసించినందుకు కృతజ్ఞతను తెలిపిరి.

సంభాషణలు సాగుచున్నవి

మాస్కో, అక్టోబరు 12. మాస్కోలోని బ్రిటిషు రాయబారి సర్ ఆర్చిబాల్డ్ క్లార్కుకెర్‌గారు చ్చాల్, ఈడెన్‌గార్ల గౌరవార్థం నిన్న రాత్రి ఒకవిందు నొసగిరి.

చ్చాల్ స్టాలిన్ సంభాషణలు మాస్కోలో సాగుచున్నవి. (రాయిటరు)

డంబర్టను ఓక్సు ప్రణాళికపై చర్చ

ప్రభువులసభలో కాన్‌బోరన్ ప్రభువు ఉపన్యాసము

లండను, అక్టోబరు 11: ప్రపంచ శాంతి భద్రతలను కాపాడే సంస్థను గురించి ప్రభువులసభలో జరిగిన చర్చకు సమాధానమిచ్చుచూ ఆసన్న నిర్వహణబాధ్యతనుగ్రహించగల వారికి అది వప్పగించుచున్నట్లు డంబర్టను ఓక్సు ప్రణాళిక సూచించుచున్నదని కాన్‌బోరన్ ప్రభువు చెప్పెను. యుద్ధనివారణ సమిత్తం యిదివరకు నానాజాతి సమితికి ప్రయోగింప వీలులేని, అస్త్రశస్త్రములను ఈ ప్రణాళిక సూచించిన సంస్థకు, లభ్యమగునను. పూర్వానుభవమును బట్టి ఈ విధమైన ఏర్పాటు తప్పనిసరి అని మనకు తెలియును. దురాక్రమణ తలపెట్టిన వెంటనే తిన్నలు తప్పవని తెలియుట శాంతిరక్షణకు అవసరము. గత సంగ్రామానంతరము సిద్ధపరచిన ప్రణాళికను, డంబర్టను ఓక్సు ప్రణాళికకు పోలికయుండుట గమనింపతగినదని కార్యాచరణకుగాను నానాజాతి బంధనలకన్న అనువుగా ఇప్పటి ప్రణాళిక నిర్మించబడినదని చెప్పెను. అధినివేశకుల పరస్పర సహకారమును గురించి ప్రసంగించుచూ నేడుదయము కనడాప్రధాని ప్రకటించిన అభిప్రాయమును సభ్యుల దృష్టికి తెచ్చి మిగిలిన అధినివేశములు కూడ అంత శ్రద్ధతోను గమనించగలవని ఆశించుచున్నామనిరి. సామ్రాజ్యాంతర్భాగస్థుల సహకారము మీదనే చాలా వరకు తొత్తపస్థయొక్క సాఫల్యత ఆధారపడి యుండునని నిరి.

నెరక నానాజాతి సమితికి బ్రిటిషు ప్రతినిధిగా ఉన్న లార్డు సెసిల్ గారు ప్రసంగించుచూ, డంబర్టను ఓక్సు ప్రణాళిక సూచించిన సెక్యూరిటీకౌన్సిలు నానాజాతి సమితిలోలేని క్రొత్తసంస్థ అని, దానినింకా అనుకూలముగా మలచవలెనని, దురాక్రమణ నివారణకు, తన సైనిక శక్తినంతా వినియోగించెదను సెక్యూరిటి కౌన్సిలు సభ్యులంతా విస్పష్టముగా ఒప్పుదల అయియుంటే బాగుండునని నిరి. వైకౌంటు శాస్త్రులు ఈ ప్రణాళికను పొగడి బలపరచిరి. లార్డు వింటరుగారు మాట్లాడుతూ, పెద్దరాజ్యాలవారు తమ సంగతులను మాత్రమే ఆలోచించుకొనిన, ఈ సంస్థ చిన్న రాజ్యాలవారి మెప్పును పెద్దగా పడయజాలదని (రాయిటర్)

డుమూమా స్కీము

ఒరిస్సా ప్రభుత్వ ప్రకటన

కటక్, అక్టోబరు 11: ఒరిస్సా ప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు: డుమూమా జలవిద్యుత్ పథకమును గురించి ఒరిస్సా ప్రభుత్వమువారు మద్రాసు ప్రభుత్వమువారితో ఒడంబడిక చేసికొనిన తరువాత ఈ పథకమును అమలుపరచుటకు ఒరిస్సా ప్రభుత్వమువారు ఒక ప్రణాళిక తయారుచేసి మద్రాసు ప్రభుత్వమువారికి పంపిరి. ఆ ప్రణాళిక ప్రకారం ఒడంబడికను రద్దుచేసినందుకు ఒరిస్సా ప్రభుత్వమువారు అభినందనీయులు. ఒరిస్సా ప్రభుత్వమువారు ఈ పథకమును అమలుపరచుటక

ప్రకటన

ఇందువల్ల నిదు స్తైమైన నాకు తెలియకేయునది ఏమనగా - లోగడ నాకల్ల అప్పట్లో నా కుటుంబ మేనేజరుగా వ్యవహరిస్తూ వుండిన అన్నంభొట్ల వెంకట సుబ్బయ్య నేను లోకులకు అచ్చులోనలసిన బుణముల సంబంధమై కోర్టులో దాఖలు చేయవలసిన అఫిడవిట్లకు గాను, నాపేర బ్యాంకు కాగితము లమీద సంతకములు చేయించుకొని యున్నాడు. ఇది 1942 సం॥ నవంబరి మాసములో జరిగినట్లు జ్ఞాపకము. ఇప్పుడు పదరు అన్నంభొట్ల వెంకట సుబ్బయ్య నా ఆస్థిలో కొంత భాగము దుర్వినియోగముతో అపహరించవలెనని తలంపుతో నవరు నా సంతకములు గల కాగితములమీద సృష్టింపుచేసి, నా హక్కులకు భంగము కల్గింప ప్రయత్నిస్తున్నట్లుగా తెలియవచ్చినది. అట్లు సృష్టింపబడిన రికార్డు ఏవిధముగాను నన్నుగాని, నా ఆస్థిని గాని బైండుచేయ నేరదని ఇదు మూలకముగా సర్వులకూ తెలియచేయదమైనది.

లేటు అన్నంభొట్ల వెంకటసుబ్బయ్య గారి దత్తుకుమారుడు

జానకిరామయ్య,

కేసవరప్పాడు అగ్రహారం, 27-9-44.

చిత్తూరు జిల్లా చంద్రగిరి తాలూకా నరశింగాపురం కాపురస్తుడు తిరుపతి రామయ్య ఎల్లరకు తెలియచేయడమేమనగా నాకామారుడు చంద్రశేఖరం శెట్టి అనువాడు కొందరు దుర్మార్గుల ప్రోద్బలముచేత కొంత సొత్తులను పైకమునుగూడా అప్పుడప్పుడు యెత్తుకొని పోవుచుండినాడు. కనుగొని దండించడములో బైట వ్యాపారస్తులవద్దను బాకీ ఆసాములు వద్దను పైకము తీసుకొని లెక్కలలో జమపెట్టకనే తాను ఖర్చుచేసుకొనుచూ వాని యిష్టప్రకారం తిరుగుచున్నాడు గాన యిదిమొదలు నా చేవ్రాలు గాని నేరులో గాని నా పరిమిషన్ లేక అప్పు యిచ్చినను బాకీ ఆసాములు అతనివద్ద యిచ్చినానని చెప్పినను వప్పుకోబడదు. వకసమయమున ఆవిధముగ యిచ్చియుండిన తక్షణమే నాకు తెలుపవలయును అదిగ్గ వకనారము లోపల తెలుపనట్లయిన పదరు బాకీలుకు నేను జదాబుదారిగాను. నా కుటుంబ సొత్తులు యావత్తున్న నా స్వయార్జితము గాన నా కామారుడు చంద్రశేఖరం శెట్టివల్ల బాధ్యుడు గాని పత్రాలు వగైరాలు వ్రాసుకొన్నవల్ల నేరదు.

తిరుపతి రామయ్య,

నరశింగాపురం, చంద్రగిరి, తాలూకా

నోటీసులు

బెజవాడ డి॥ మునసబు కోర్టులో

O. P. 53/44

పిటీషనరు:—నైషధం అనుసూయమ్మ, పిటీషనరు భర్త లేటు వెంకట చంద్రమౌళిగారి తాలూకు భారత యిన్సురెన్స & Co, Ltd, Policy No. 81786, dated 28-3-37 రు దాఖలా మొత్తం వెయ్యిరూపాయలు వసూలు చేసికొనుటకు ధర్మిషన్ నిమిత్తం దాఖలుచేసిన పిటీషన్ 11-11-1944 తేది ఆక్షేపణ నిమిత్తం వాయిదావేయబడినది, గనుక ఆరోజున ఆక్షేపణ యున్నయెడల కోర్టులో తెలుపుకోవచ్చును.

బెజవాడ, 7-10-44. } పి. అప్పారావు, పిటీషనరుతరపున అడ్వకేటు.

బెజవాడ డి॥ ము॥ కోర్టులో

IInd Addl. O. S. 289/1944.

వాది:—దూబగుంట సుబ్రహ్మణ్యం.

ప్రతివాదులు:—సాగట రేదుకొండలు, 2. యీ విశ్వేశ్వరరావు.

వాది ప్రతివాదులు పయిన తనఖా దస్తావేజునుబట్టి రు 1723-10-8 లు యీ నెంబరుకు దావా దాఖలు చేయగా అందుపయిన ప్రతివాదులు ఆక్షేపణ నిమిత్తం 20-10-44 తేదీకి వాయిదా వేయబడియున్నది. మరిన్ని ప్రతివాదులు తాలూకు నికాస్తీ I. A. 2209/44 రున ఘయిం జప్తు చేయబడి ప్రతివాదులకు నోటీసు నిమిత్తం 20-10-44. తేదీకి వాయిదా అయియున్నది. ఆరోజున ప్రతివాదులు పైకోర్టువారియెదట వుదయం 11 గంటలకు హాజరయి ఆక్షేపణలున్న మనవిచేసుకోవలెను. లేనియెడల ప్రతివాదులను యస్సుపార్టీచేసి తీర్మానించబడునని యిందు మూలముగా ప్రచుర పర్చుటయైనది.

డి. వి. నారాయణరావు,

వాదితరపు అడ్వకేటు.

"లివరైన్"
ఏల్లల కడుపులో జల్లవాడిక

కావలెను

దిగువ తెలుపబడిన వూళ్ళకు మా దినప, వార, పత్రికలను వారి స్వంతబాధ్యతతో అచ్చుటకై న్యూస్ వెండర్లు కావలయును.

దర్శి కనిగిరి

పొదిలి కందుకూరు

వివరములకు:—

సేల్స్ మేనేజరు.

ఆంధ్రపత్రిక కార్యాలయము, పోస్టు బాక్సు 2:2, మద్రాసు.

గంటల పంచాంగం

తారణ సం॥ ఆశ్వయుజ బ॥ ద్వాదశి 1944 సం॥ అక్టోబరు 13 శుక్రవారం

శు॥ ద్వా రా 4-22 మఘ ప 1 20 వర్జ్యం రా 10-3 మొ 11-49 సు.

బ॥ త్రయో॥ అక్టోబరు 14 శనివారం

శ॥ త్ర తె 6.26 పుబ్ప ప 3 46 వర్జ్యం రా 11-42 మొ 1-28 సు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆశ్వయుజ బ॥ ద్వాదశి

శుక్రవారము

హరిజనోద్ధరణ

ఈనెల 10-వ తేది నెల్లూరు జిల్లా సంగంలో జరిగిన మద్రాసు-నెల్లూరు మండలాల ప్రథమ ఆంధ్రమహాసభకు అధ్యక్షత వహిస్తూ, శ్రీ కె. సంజీవి కామత్ గారు చేసిన హితవు హరిజనులు యావన్మందీ పాటించదగ్గది. స్వజాత్యుద్ధరణకు సంబంధించిన వుద్యమాల్లో హరిజనులింతకంటె ఎక్కువశ్రద్ధవహించి, తత్కార్యకలాపంలో ఇప్పటికంటె ఎక్కువగా పాల్గొనవలెనని శ్రీ కామత్ గారు హెచ్చరించారు. తమ శ్రేయస్సును గాని, తమ హక్కులను గాని, తమపట్ల సంఘంయొక్క బాధ్యతలు గాని గుర్తెరుగక, నానాఅవమానాలు సహించి, కష్టనిష్ఠూరాలుభరించటమే తమ కర్తవ్యమని హరిజనులు తలపోసిన రోజులు లేకపోలేదు. కాని, ఆ కాలం గతించింది. హరిజన సంఘం జాగురితమైంది. హరిజనుడు ప్రబుద్ధుడైనాడు. తన పతితస్థితిని తెలిసికొన్నాడు తన హక్కులను గుర్తించాడు. పురోభివృద్ధిని కాంక్షిస్తున్నాడు. కష్టం తెరువని రోజుల లో హరిజనులు ఉన్నత జాతులవారిపైన ఆధారపడటంలో అర్థమున్నప్పటికీ, నేడు స్వసంఘోద్ధరణకు విద్యాబుద్ధులు గల హరిజనులే నేడు నడుంగట్టి ముందు నిలవబడవలసి వున్నారు. నిమ్నజాతులపట్ల తతిమ్మాసంఘాలవారు తమ ధర్మాన్ని ఎంతగా గుర్తించినా, స్వయంసహాయం లేనిది నిమ్నజాతులవారు సమగ్రమైన అభివృద్ధిని పొందలేరు. తక్కిన తరగతులవారైనా, హరిజనులకు తామేదో మహోపకారం చేస్తున్నామన్న భావం లేదిలేపట్టి, హరిజనసేవ సహజమైన తమ విధాయక కృత్యంగా యెంచినప్పుడే హరిజనసంఘయుల అవ్యాజానురాగాన్ని పొందగలుగుతారు.

తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల నాశించి డాక్టరు అంబేద్కరు ప్రభృతులు ఎంతగా వాదించినప్పటికీ, హరిజనులు ప్రత్యేకజాతి కాదనిన్ని, హిందూ సంఘంనుంచి చీలిపోవటం అనుచితమని శ్రీ కామత్ గారు పలుమారు చెప్పారు. హరిజనులు హిందూ సంఘంలో అసంస్కృతులూ, అపరిణతబుద్ధులూ హరిజనులను అంటరానివారుగా పరిగణించినప్పుడు, శంకర, రామానుజాది మహాత్ములు, మహాతాచార్యులు మాత్రం జాతిమాత్రభేదాలతను దోషంగా వర్తించలేదు. ఒకవేళ ప్రాచీనకాలంలో అస్పృశ్యతాదికట్టుబాట్లకు అవసరం వున్నదనుకుంటే, నేటి సంఘ వ్యవస్థలో మాత్రం అట్టి నిబంధనలు అర్థరహితమైనవేగాక అనర్థదాయకమని వేరే చెప్పనక్కరలేదు. అంటరాని తనమన్నది గాంధి మహాత్ముని అమోఘకృషివల్ల, నేడు నామమాత్రావశిష్టమై వున్నది. కరుడుగట్టిన సనాతన మతాచారాలకు నిలయమైన తిరువాంకూరువంటి స్వదేశసంస్థానంలో హరిజన దేవాలయప్రవేశం అనుమతించబడటంకంటె, పూర్వాచారాలు సడలిపోయిన వనటానికి ప్రబలమైన నిదర్శనం వేరే ఏంకావాలి? దేశపరిస్థితినీ, కాలప్రభావాన్ని గుర్తించిన వారెవ్వరూ హరిజనాభ్యుదయాన్ని శంకించనక్కరలేదు. ప్రత్యక్షంగా కష్టాలకు లోనవుతూవుండే హరిజనులలో కొంత అసహనం జనించటం సహజమే. కాని, అంతమాత్రంచేత హరిజనులు తాము ప్రత్యేకజాతికి చెందినవారమని గాసి, హిందూ సంఘంనుంచి వేరు పోతామనిగాని వాదించటంకంటె విపరీతముండబోదు. నిమ్నజాతులు పైకిరావలెనన్న రక్తం బలియివ్వక తప్పదనీ బాహుబలంవల్ల తప్పితే వాదంచేత తమ హక్కులు పొందలేరనీ, ఆంధ్రదేశ పర్యటనలో ఇటీవల డాక్టరు, అంబేద్కరుగారిచ్చిన సలహాను హరిజనులు హర్షిస్తారనిమేము నమ్ముతాం. రాజప్రతినిధి కార్యనిర్వాహక సభ్యత్వపదవి నధిష్ఠించి, శాంతి, భద్రతలకు బాధ్యత వహించవలసినట్టి వ్యక్తి ప్రజలకట్టి దౌర్జన్య ప్రేరకమైన సలహా యివ్వటం నిజంగా ఆశ్చర్యకరం. పశ్చిమగోదావరిజిల్లా ఆదిమాంధ్ర సంఘంవారివలెనే యావదాంధ్ర దేశ హరిజనులు కూడా డాక్టరు అంబేద్కరుగారి మాటలను ఆమోదించరని విశ్వసిస్తున్నాము. సత్యబద్ధమూ, న్యాయసమ్మతమూ నగు హరిజనాశయసిద్ధిని అడ్డుపెట్టగలవా రుండరనీ, అచిరకాలంలోనే హరిజనులు యిడుమలు తొలగిపోగలవనీ మా ఆశయం.

బర్లాండ్సుకు బ్రిటన్ హెచ్చరిక

లండను, అక్టోబరు 11: యుద్ధనేరస్థులు తలదాచుకొనేందుకు ఐర్లాండుకు వీయే పక్షములో, బ్రిటనుపైఖరి ఎలా ఉండేదీ, ఐర్లాండుకు విస్పష్టము చేయబడినదని, నేడు డొమినియను ఆంధ్రు సెక్రటరి ఎమరీఇవాన్సు కామన్సులో తెలియజేసెను.

పోర్చుగలు సమాధానము

సర్వమైన అధికారముగల జాతీయాంతర్జాతీయ న్యాయస్థానములు జరుపు విచారణకుండి తప్పించుకొనుటకు యుద్ధనేరస్థులకు తాను స్థావరము లివ్వనని పోర్చుగీసు ప్రభుత్వము బ్రిటనుకు తెలియజేసెనని రిచర్డ్సులాగారు కామన్సులో ప్రకటించిరి.

ఇరిట్రియా భవిష్యత్తు

లండను, అక్టోబరు 11: పూర్వము ఇటలీ కాలనీగాఉన్న ఇరిట్రియాను తిరిగిఇటలీకి వప్పగించే అభిప్రాయమున్నదా అని ఒక కామ్రేడ్ సభ్యుడు ప్రశ్నింపగా, శాంతి బహుమానకే జరిగినపిమ్మట దానిని గురించి సంయుక్తరాజ్యము బాలోచించునని ప్రధానులాగారు చెప్పిరి. ఎర్రసముద్రములో బ్రిటను రాకపోకల మార్గంమీద వ్యూహములో ఇటలీని ఇనప్రపట్టు చేయుటానికి చాలా యిది ప్రశస్తులు రని పలియము ఆస్టరు చెప్పగా అట్లాంటికుచార్టరుప్రకారం చేసినది ఒకబ్రిటనే కాదు ఈ బట్టి సంయుక్తరాజ్యాలు దీనిని ఆలోచించవలసియుంటుందని లార్డు చెప్పిరి.

ఆకెను లో మరల యుద్ధ ప్రారంభం

ఆకెను - కలోసురస్తా మిత్రసేనలు ఛేదించాయి

లండను, అక్టోబరు 11: ఆకెనులోని జర్మను సేన శేషరక్షగా బుధవారం ఉదయం 10 గంటలలోగా లొంగిపోవలెనని నిన్న లేనియెడల, ఆ నగరం ధ్వంసం చేయబడునని నిన్న అమెరికను సేనాని ముగ్గురు వారం ఉదయం 11 గంటలకు ఒక శాంతి దూతద్వారా ఆకెనులో ఉన్న జర్మను సేనానికి అంత్యసందేశం పంపించాడు. 24 గంటలవ్యవధి యిచ్చాడు. అందుబట్టి జవాబు ఏమిన్ని రాలేదుగనుక యుద్ధప్రారంభించబడినది. అంతవరకు అనగా ఆ 24 గంటల కాలము న్నూ యుద్ధతాత్కాలికంగా విరమింపబడింది. ఆకెనులోని భవనములమీద నేడుదయం వరకు తెల్లజెండాలు ఎగురుతూనే ఉన్నాయి. ఇంతవరకు నారిపద్దవంచి జవాబు రాలేదు. కాని, జర్మను వార్తాసంఘము మాత్రము అటువంటి జర్మనుసేన శరణు వేడుటకు నిరాకరించినది అని ప్రకటించింది. జర్మను వార్తాసంఘపు ప్రకటనద్వారా తప్పనుకోకవిధంగా జర్మనుసేనయొక్క నిర్ణయం తెలియలేదు.

ఆకెను నగరంలో 16 వేలమంది ప్రజలున్నారు. అక్కడ జర్మనులు ఉన్నారు.

నేడుదయం తిరిగి మిత్రసేనలు యుద్ధం ప్రారంభించి ఆకెనునుంచి కలోనుకు పోయే రస్తాను ఛేదించాయి.

248 మంది జర్మను సైనికులు ఆకెనులోని జర్మను సేనలనుంచి గతరాత్రి విడిపోయి తెల్లజెండాలు చేతబట్టుకొని పారిపోతూ ఉంటే, బ్రైటీలుగ పట్టుకోబడినారు. వారివెంట 100 మంది జర్మను పౌరులు కూడా ఉన్నారు. నగరం ధ్వంసంచేస్తామని మిత్రసేనాని పంపిన సందేశం యొక్క ఫలితం ఇది.

నేడు 200 అమెరికను ఫిరంగులు ఆకెను నగరం మీద బాంబులువేసి ధ్వంసం చేస్తున్నాయి జర్మనులు ఆకెనులోనికి రెండు కొత్తసేనలను తీసికొనివచ్చారు (1) హోకెను (2) బ్రాడ్డెన్బర్గు అనే రెండు గ్రామాలలో అమెరికను ఫీల్డ ప్రవేశించింది ఆ గ్రామవీధులలో ఇప్పటికు పోరాటం జరుగుతోంది. ఈ రెండు గ్రామాలకు మధ్యగా ఉన్న ప్రదేశం కూడా అమెరికనుల వశమైతే, ఆకెను నగరంలోని జర్మనులు ఇక తప్పించుకొని పారిపోయే మార్గం ఏమీలేదు. ఆకెను దిగ్బంధనం పూర్తి అవుతుంది.

పెల్లునదీతీరాన తీవ్రయుద్ధం

మిత్రసేనలు వాల్చెర్సుదీవికి పోయే రైలుపంతెన ఆక్రమిస్తున్నాయి

లండను, అక్టోబరు 11: కెనడా పటాలములు పెల్లునదీ ముఖద్వారంవద్ద పెల్లునది దక్షిణతీరం మీద దిగింది. అక్కడ బ్రైస్కెన్సువద్ద జర్మనుసేన ఉన్నందున యీ బ్రైస్కెన్సు ఆక్రమించాలని కెనడాసేన అక్కడ దిగి పోరాటం సాగిస్తోందని జర్మను వార్తాసంఘం ప్రకటించింది.

దక్షిణ బెల్జియం లంకకు వాల్చెర్సు లంకకుపోయే రైలుమార్గాన్ను ఆక్రమించడానికి మిత్రసేన ప్రయత్నిస్తూఉన్నదనిన్ని, కొన్ని గస్తీ పటాలములు వెండ్రుసెట్టుకు యిప్పటికే చేరినవనిన్ని జర్మనువార్తా సంఘం వెల్లడించింది.

పెల్లునదీ దక్షిణతీరంలో హూస్ప్లాట్ వద్ద దిగింది. ఇది బ్రైస్కెన్సుకు 5 మైళ్ళు పడమరగా ఉంది. బ్రైస్కెన్సువద్ద జర్మను సేన ఉంది. లీయోపాల్టు కాల్వ దాటివచ్చిన కెనడా సేనతో ఒకమూల జర్మనుసేన పోరాడుతూఉంటే, జర్మను సేన వెనకవైపు పెల్టుతీరమందు యీ కొత్త జర్మను సేన నిన్న దిగింది. లియోపాల్టు కాల్వ దాటివచ్చిన కెనడాసేనను అక్కడికంటి తరిమివేయాలని జర్మనుసేన తీవ్రంగా తిరుగుదాడి సాగిస్తోంది. కాని కెనడా సేన అక్కడికంటి కదలడంలేదు. అక్కడ ఇంత తీవ్రపోరాటం జరుగుతూ ఉన్నప్పటికీ కెనడా సేన 1,000 ఖైదీలను ముందుకు విస్తరించింది. పెల్టునదీ ముఖద్వారంలో ఉన్నవారు పరమొదటైన లంకలలో చాలా పెద్ద జర్మను సేన చిక్కుకుపడియున్నది. అని తప్పించుకొని పారిపోవుటకు వీలైన వంతెనమార్గాన్ని మిత్రసేనలు బంధించడంవల్ల అనేక జర్మనుసేన చావుకు సిద్ధమై పోరాడుతూ ఉండాలి. ఘనకార్యంతేలేదు

బ్రిటిషు రెండవసైన్యం ఆర్నెమేలు - నిజ్మెగను పెల్టుకెనాలు వోడ అనే మూడు పట్టణాలమ్మీద అంతరంతరు ఆక్రమణగా పైనికబలాన్ని సమకూర్చుకుంటూ ఉన్నదని జర్మను వార్తాసంఘం ప్రకటించింది.

క్లుగ్‌రష్యనుల కైవసం

తూర్పుప్రష్యావైపు సోవియటు ముట్టడులు

మాస్కో, అక్టోబరు 11: రష్యనులు ట్రాన్సిల్వేనియా మధ్యభాగమును స్వాధీనపరచుకొన్నారని మార్షల్ స్టాలిన్ ప్రకటన చెలువుదున్నది. జెగ్‌డోడా సోవియట్ల వైపరమైనదని అధికారప్రకటన తెలిపెను. క్లుగ్ అనబడు నియన్నా పరిష్కారం క్రింద హంగరీకి అప్పిచ్చిన ట్రాన్సిల్వేనియాగా భాగంలో ఒక ముఖ్యమైన రేవనగరం.

తూర్పుప్రష్యావైపు ముట్టడులు

తూర్పుప్రష్యారక్షణలను విచ్ఛేదమొనర్చి తొత్తుగ్గాలను రష్యనులు లభింపచేసుకొంటున్నారు. టాగ్రోగెన్ అనుకీలకస్థానం జర్మనులు గోల్పోవుట తూర్పు ప్రష్యా రక్షణలను గొప్పదెబ్బ అనవలెను ఇక్కడ జర్మనుసేనలు విశేష సామగ్రిని నష్టపడినవి.

జనరలు బాగ్రామ్యాన్ సేనలు బాల్టిక్ తీరాన్ని చేరినతరువాత నీమెన్ నది ప్రాంతంలో అనగా తూర్పు ప్రష్యా ఉత్తర సరిహద్దువద్ద విశేష సైన్యబలంచేర్చి విజృంభిస్తున్నవి. ఇక్కడికి టిల్సిట్ సమీపంలో నున్నది. ఈ పట్టణమీద సోవియటులు దృష్టి యిప్పటికే పడుచున్నది.

హంగరీలో ఎర్రసైన్యం తిన్నగా స్లొవేకియావైపుగను, పశ్చిమాన బుడాపెస్టువైపునను ముందు జవేస్తున్నది. డెబ్రెక్‌జెన్ అను రైల్వే జంక్షనులో అధికభాగం యిదివరకే సోవియట్లు చేతుల్లో ఉన్నది. అనేక టక్సిస్‌దళాలు లొంగిపోతున్నవి.

ఉత్తర ఫిన్లాండులో రష్యనుల కొత్త విజృంభణ

ఉత్తర ఫిన్లాండులో రిబాచిసెన్న లాంగో సోవియటు దళాలు దిగి దాడులు సాగిస్తున్నాయనియు తూర్పుప్రష్యా సరిహద్దువద్ద టాగ్రోగెన్ ఖాళీచేయబడెనని యు జర్మన్ ప్రకటన తెలిపెను.

యుద్ధసమాప్తి సమీపించింది

[illegible]

కాలంలో కూడా యీకా ఈ యుద్ధం జరుగుతూ ఉండడం అసంభవమని ఆ జర్మనునాయకులు గ్రహించినట్లుగా సూచనలు చాలా కన్పిస్తున్నాయి.

స్వదేశంకోసం పోరాడే దేశభక్తులకు జర్మనులు చాలామంది వీరావేశంతో ఉన్నారనిన్ని, నార్వేదేశపుకొండలమీద అనేక కొత్త జర్మను ఆయుధాలు భద్రపరచబడియున్నవని యు వదంతులుమాత్రం ఉన్నాయి. ఇటువంటి పుకారులన్నీ లోటుల బుద్ధిని పెంపొందింపజేసి పట్టించుటకున్నూ, మరపించుటకున్నూ చెప్పే మాయమాటలు తప్ప మరేమీ కావు.

ఏవైనా కొత్త ఆయుధసాధనములను అపారంగా తయారుచేసి కొత్త దండయాత్ర సాగించగల స్థితిలో జర్మనీ లేదు. జర్మను ఫ్యాక్టరీలు అట్టి సమర్థస్థితిలో లేవు.

జర్మను పత్రికలు గత కొలదివారాల నుంచిన్నీ ఏ ధోరణిలో వస్తున్నవో అది బాగా ఆలోచించవలసిన విషయం. జర్మనీలోని జాతీయవన స్థయిర్యం గాని దేశమధ్యంలో జరిగే యుద్ధకృషిగాని భగ్నమైనట్లయితే జర్మను దేశభక్తులందరూ ఏకంగా పనిచేసినప్పటికీ, ఇంగ్లాండుమీద తమ పగసాధించుకోజాలరు. ఇంగ్లండునుధ్వంసం చేయాలనేవారికోసం నెరవేరజాలదు కనుక ప్రస్తుతి యుద్ధరంగాలలోని ఉత్తరగతి విషయంలోనే కొనసాగుతూ ఐరోపాఖండ భవిష్యత్తు విషయంలో కూడా యుద్ధం అటో యిటో తేలవలసిన అంత్యపరీక్షా వస్థలోకి వచ్చింది.

తూర్పు రంగంలో రష్యనులు తిరిగి భారీప్రమాణంగా పెద్దపోరాటం సాగించే సూచనలు కన్పిస్తున్నాయి. ఈ రష్యను దాడి సాగినట్లయితే, జర్మనులు తమ స్థిరస్థావరములనుండి కదలకుండా ఉండెగలిగినట్లయితే, చాలా మొండియుద్ధం జరుగుతుంది. కాని, ఒక్కసారి యీ జర్మను సేనలు కొంచెంగా స్థానభ్రష్టం అయినట్లయితే, జర్మను సేన వెనక్కి పారిపోవడం సాగిస్తుంది. పారిపోయే సేనకు సాయపడు సన్నద్ధయి చేసి దానిని నిలువజెట్టడం యీ కాలంలో చాలా కష్టసాధ్యం. ప్రస్తుతం యుద్ధరంగాల ప్రాంతంలోఉన్న జర్మను పైకస్థావరములను జర్మను అధికార్లు చాలా బందోబస్తు చేస్తున్నారు. వారికి సాధ్యమైనంత ఎక్కువ సేనను శ్రేష్ఠమైన సేనలను అయుధపుట్టువంటి అనేక ముఖ్యస్థలాలలో సమకూర్చి దించుచున్నారు.

అయితే పోలండు యుద్ధరంగంలో అమెరికనుసేనాధిపతియగు జనరలు మార్షలు పారిజైనా అనటి యుద్ధతంత్రములను పరిశీలిస్తున్నాడు. అటు రష్యను సేనలు కొత్త దండయాత్ర తీవ్రంగా సాగించుటకు సిద్ధమౌతున్నవి. ఈ రెండు సందర్భములు పట్టి చూస్తే యుద్ధరంగ పరిస్థితులు పట్టి చూస్తే యుద్ధరంగ అనుసరించుటకు యెక్కువ త్వరగా నే, యుద్ధాగ్రప్రయాణం, యుద్ధ మార్పు మీదనున్నాయ్ అని గ్రహించవచ్చు.

మౌడాక్ మిత్రకైవసం

మాయూ ప్రాంతంలో శత్రుపిరంగుల కాల్పులు

క్యాండీ, అక్టోబరు 11: నేటి ఆగ్నేయ ఆసియాలో యుద్ధకార్యాలయ ప్రకటనయిలా బయటపడుచున్నది:

మాయూకొండప్రదేశాలలో మాండ్రాడు వైరుతిగా మిత్రసేనలిటీవల ఆక్రమించుకొన్న స్థానాలపైన జపానువారు ఫిరంగి గుండ్లను వర్షించిరి. పశ్చిమాగ్రికా సేనలు మాడాక్ అను గ్రామాన్ని ఆక్రమించుకొన్నయి. అయితే ఆ గ్రామానికి యీశాన్యంగా సరిహద్దు కొండలలో శత్రువుతో యింకా సంఘర్షణలు జరుగుచున్నవి.

టిడ్డింఫోర్టు స్టేట్‌రోడు మన శత్రువుల కాల్పులకు గురియగుచున్నవి తూర్పు నుండి టిడ్డింవైపు పురోగమిస్తున్న భారతీయసైనికులు శత్రు తిరుగుదాడులను తిరుగగొట్టిరి. అనేక జపాను సైనికులు గాయపడిరి.

అరఖాన్ కోస్తారోడు అగ్రభాగమున గల బాలిబజారునుండి మాయూశ్రేణి తూర్పుభాగానికి పోయే 8 మైళ్ల పొడువు గల గోపేకను ప్రవేశంవద్ద జరిగిన ఘోరపోరాటంలో వంద జపాను సైనికులు చంపబడిరనియు, దక్షింపబడ్డ ఆశ్రయాలు మంటలు కాల్పబడినవనియు పశ్చిమతీరంలో యీ రాత్రి కన్పించుచుండెననీ తెలుపబడుచున్నది.

గోపేకను మబలంగా రక్షింపబడకలేదని శత్రువు బహుశా తలచి కొద్ది పదల సుదితో దెబ్బతీసెను. వారివద్ద చిన్న మరఫిరంగులు మాత్రమే యుండెను. కాని యెక్కువ సంఖ్య మిత్రసేనలు వారిని యెదుర్కొనడం వల్ల జపానువారి పాచికలు పారక వారు వెనకకు ఉపసంహరించకలసి వచ్చెను. ఈ ఫలప్రయత్నంలో జపానువారు అనేకమంది సైనికులను నష్టపడిరి.

(అ. ప్రె)

రైక్యూపై అమెరికా నౌకా విమానాల దాడి

12 జపానునావలు మునిగెను

వాషింగ్టన్, అక్టోబరు 10: అమెరికా నౌకాసైనిక విమానాలు నిన్న రైక్యూ దీవుల మీద దారుణముగా దాడి సలిపెను. కనీసం 12 జపాను నావలు మునిగెను. 14 బహుశా మునిగెను. భూభాగంలో 12 శత్రువిమానాలు ధ్వంసమైనవి. 14 జపాను విమానాలు కూల్చబడెను. శత్రువు యీ దాడిని నిరీక్షించనందున వన విమానాలకు ఎక్కువ ప్రతిఘటన యుండలేదు మిత్రనావలకు నష్టమేమీ కలుగలేదు. మిత్రవిమానాల నష్టం స్వల్పం.

రైక్యూ దీవులు కోబ్ దక్షిణంగా దాదాపు 600 మైళ్ళలోను, మనిలా ఉత్తరాన 900 మైళ్ల దూరంలోను కలవు. ఫార్మోసాకు కూడా యిది సమీపమే. ఈ దీవులమీద యిదియే ప్రథమ అమెరికనుదాడి. రైక్యూదీవుల సమూహంలో 55 దీవులున్నాయి.

జపాను ప్రకటన

లండను, అక్టోబరు 11: నిన్న ఉదయం 7నుండి మధ్యాహ్నం 3 గంటల మధ్యకాలంలో 400 అమెరికా నౌకా వాహక విమానాలు నాలుగు రంగాలుగావచ్చినవా, మియాకో, అమామి, ఓకినా అనురైక్యూ సమూహములోని దీవులపై దెబ్బతీశాయని, సైనిక స్థావరాలకు, నావలకు కొంత నష్టమేర్పడెననీ జపాను ఇంపీరియల్ ప్రధాన కార్యాలయప్రకటన తెలుపుచున్నది.

బారియాకసేరూ దీవిలో మిత్రసేనలు దిగెను

పాలాదీవుల సమూహంలో యిటీవల అమెరికాసేనలు దిగి ఆక్రమించుకొన్న గరాకాయోదీవికి నాయవ్యాన 7 మైళ్ల దూరమునగల బారియాకసేరూ దీవిలో అమెరికాసేనలు శత్రువునుండి ఎట్టి ప్రతిఘటనలేకుండా తొత్తగా దిగాయని అడ్మిరల్ నిమిట్జు ప్రకటన తెలుపుచున్నది.

ఈజిప్టు కొత్తప్రభుత్వ లక్ష్యాల వివరణ

కైరో, అక్టోబరు 11: ఈజిప్టు కొత్త ప్రధాని అహమ్మద్ మెహర్‌పాషా తమ దేశం మిత్రరాజ్యాల యుద్ధకృషికి సర్వసహాయం చేస్తుందనీ, బ్రిటనుపట్ల స్నేహభావాన్ని ప్రదర్శిస్తుందనీ రాయిటర్ విలేఖరికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలియజేశాడు. యుద్ధరక్షణలోనేగాక, పసిఫిక్ రంగంలోకూడా మిత్రరాజ్యాలకు సంపూర్ణసహకారం చేయగలిగినంతవరకు తన ప్రభుత్వం చేయగలిగిన సహాయమంతా చేస్తుందనీ, ప్రజాస్వామ్య రాజ్యాలపట్ల - ముఖ్యంగా బ్రిటనుపట్ల హృదయపూర్వకమైన త్రిని కనబరస్తుందనీ కూడా ప్రధాని అన్నాడు. ప్రజాస్వామ్య సూత్రాలంటే ఈజిప్టుకు విశ్వాసం వున్నదనీ తన పాత సంధిమరకుల స్థానాలను పాటిస్తుందనీ ప్రధాని చెప్పాడు.

ఆహారనిలవలు: ప్రభుత్వం అశ్రద్ధ

అసెంబ్లీకి రంగాగారి అజ్ఞర్నమెంటు నోటీసు

మద్రాసు, అక్టోబరు 11: శ్రీ యస్. శ్రీ. రంగాగారు రేపు రాబోయే సమంజసమైన సెషన్లో సమావేశమునందు ఈ క్రింది విధముగ ప్రతిపాదన తీర్మానములను ఉపాదించుటకు నోటీసు నిచ్చిరి.

ప్రజలకు ముఖ్యమైనటువంటి, అత్యవసరమైనటువంటి ఆహారధాన్యములను ప్రభుత్వమువారు సకాలములో సేకరించి నిలవజేసి అన్నిప్రాంతములకు సమానమైన పంపిణీచేయకపోవడమువల్ల మద్రాసు రాజధానిలో విశాఖపట్టణము, మలబారు జిల్లాలోను ఒరిస్సా రాజధానిలో పూరీ, కటకంజిల్లాలలోను దీర్ఘకాలంగా రాష్ట్రములలో కొటకమునగూర్చి అసెంబ్లీలో చర్చించుటకు సమావేశము కజ్జరన్ చేయగోరుచున్నాము."

ఉద్యోగవార్తలు

ఎం. రామచంద్రరావునాయుడు గల్లా జడ్జి 3 నెలలు సెలవొసంగబడెను.

కోటలోకిపోను పాసులక్కరలేదు

మదరాసు కోటలోనికి పనిమీదపోయేవారికి యిక ముందు పాసులు అవసరం లేదు. ఇదివరకు యిచ్చిన పాసులు వాపసు యివ్వవలసియుండును.

విశాఖజిల్లాబోర్డు

సురంగ జమీందారుగారు విశాఖపట్టం జిల్లాబోర్డు సభ్యులుగ శ్రీ బ్రోజ చంద్రదేవ్ గారిస్థానే నియమింపబడిరి.

కోర్టు ధిక్కారం కేసు

మదరాసు, అక్టోబరు 10: కాకినాడలో పడిక విశ్వనాథ యజ్ఞేశ్వరశాస్త్రిగారు కోర్టుధిక్కారం చేసినందుకు విచారణ చేయవలెనని అడ్వకేటు జనరలు పి. వి. రాజమన్నారుగారు మదరాసు హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ లక్ష్మణరావు గార్ల యెదుట తెచ్చిన కేసును విచారించి అతనికి నోటీసు పంపిరి. శాస్త్రిగారు పార్టీగానున్న ఒక కేసులో కాకినాడ జిల్లా ముసిబు తీర్పు చెప్పినందున ఆ తీర్పు పరికాదరియు ముసిబు న్యాయంగా ప్రవర్తించలేదు. కనుక అతనిపై చర్య గైకొందునియు, శాస్త్రి ముసిబుకి లేఖవ్రాసెను. అది కోర్టు ధిక్కారంగా ఎంచబడెను.

శ్రీకాకుళం అధ్యక్షుని తొలగించుట

శ్రీకాకుళం మునిసిపలు సంఘాధ్యక్షులు సి. నరసింహం. గారి పై సంఘసభలో పెట్టిన బరువు 81 వ తేదీన విశ్వాసరాహిత్య తీర్మానం అంగీకరించబడినందున వారి నా ఉద్యోగం నుండి ప్రభుత్వంవారు తొలగించినట్లు గతటులో ప్రకటించబడెను.

విశాఖపట్నంజిల్లాలో గోలుగొండ తాలూకాయందు కోలుగుంట గ్రామము, పీరపల్లి తాలూకాయందు అప్పలరాజపురం గ్రామములందు పంచాయతీబోర్డులను ప్రభుత్వంవారు నియమించిరి.

శ్రీ కొట్రా అదిశేషయ్యగారు

నెల్లూరు, అక్టోబరు 9: శ్రీ కొట్రా అదిశేషయ్యగారు (ఆంధ్రపత్రిక విలేఖరి) గౌరవబెంచిమాజిస్ట్రేటుగ నియమింపబడిరి.

కాంగ్రెసుసుండి దారాగోపాలశాస్త్రి రాజీనామా

ఒంగోలు, అక్టోబరు 11: ధారాగోపాలశాస్త్రి, పురపాలకసంఘ అధ్యక్షులు, ఒంగోలు యిటుల వ్రాయుచున్నారు:



గృహక్షేమ ణము ను
బలపరచుట

బిడ్డల
దేహదారుఢ్యమును
వృద్ధివరచుట



నేరు అమూల్యమైనవి. ఏకాంతిగా దొరికినప్పటికి బిడ్డలకు, రోగులకు దుక్కిటి అవసరమైనది. కాబట్టి పువాచేయక మీకు అవసరమున్నప్పుడే కొనుడు.

కోళ్ల నిర్మాతలు దేశ సౌభాగ్యమునకు సహాయకారులు ఈ గొప్ప మార్గముల మూలముననే వ్యాపారము, వాణిజ్యము విస్తరించును.

భారతదేశమున ఆసేతు హిమాచలము రాజమార్గముల యందు యీ రోడ్ పనివారు గుంపులు గుంపులుగా సాగిపోవుచుందురు. ఆనందముతో, పని రీతికనేనివారి చేతులందు, గడ్డపారలు, గునపములు, రూర్పు, దక్షణము, పశ్చిమ, ఉత్తరము, నాలుగు ముఖములుగా నేలమీద నాట్యమాడుచుండును.

మద్రాసు ప్రెసిడెన్సీకి డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు వి. కనకయ్య
కెట్టి అండ్ కంపెనీ,
105. నైనియప్పనాయకన్ వీధి, మద్రాస్.
మెసర్సు ఎం. సరఫాలీ & కంపెనీ,
10. కెంబుదాస్ వీధి, మదరాసు.

AGRICO TOOLS
అగ్రికో పనిముట్లు.
తాపిరశ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, (అగ్రికో డిపార్టుమెంటు,) గోల్మాలివారిచే ప్రకటింపబడినది.

మీ సైకిళ్లనుండి
పూర్తిలాభము పొందుడు

సైకిళ్ళు సుపయోగించువా రందరికి హింద్ సైకిల్స్ లిమిటెడ్‌వారు ఈ క్రింది సలహాలను చేయుచున్నారు. కాని, పంపుమని కోరువా రందరికి తగినన్ని సైకిళ్లను పంపుటకు వీలులేనందున, క్షమించ కోరుచున్నారు.

మంచి స్థితిలో నుంచికొనుట: టైర్లలో గాలి లేనప్పుడు నడాడి చేయకూడదు. చేసినచో—అందులోనూ చదునుగాలేని బాటలమీద—గాలి పూర్తిగా పోయి, నీవు కారినదకను పోవలసిపట్టును. అప్పుడు కూచిగానుండు రాట్లు చక్రముల అంచు (Rims) లకు తగిలి నొక్కులుపడును. పిమ్మట బ్రేకులు చక్కగా పట్టనే పట్టవు.

ముందు వెనుకల బ్రేకులను భద్రముగను, అనుపుగను వుంచుము.

తేమ పడినప్పుడు తుడిచివేయుము. బాటలలో పోవునప్పుడు చేరిన దుమ్ము సమయమున కొక్కసారైనా తుడిచివేయుము. ఇది చేయుచున్నదో. ఎంత శ్రేష్ఠమైన ఎనామలు, పెడుగులనైనా తినివేయు తుప్పు ఆ రాగములకు పట్టదు. సైకిలు ఎప్పుడూ నిగనిగ లాడుచుండును.

చక్కగా పనిచేయించుకొనుట: చైను తగుమాత్రమే బిగువుగా నుండవలెను. ఎక్కువ బిగువైన, శీఘ్రముగ అరిగిపోవును. చాలా వదులైన, పూడి పడిపోవును. అకస్మాత్తుగ ప్రాణాపాయము కూడ సంభవించవచ్చును. బాలబేరింగులను అప్పుడప్పుడు విడదీసి, మరల గ్రీసు వేసి పుంచవలెను. మీ సైకిలువ్యాపారి వానిని సరిగా పొదిగి యుంచగలడు. అట్లు చేయించినచో, చక్రములు సరాగముగ చుట్టును. చైను వేళ్లాడక, చక్కగా పని చేయును.

హింద్ సైకిల్స్ బాంబాయి

హింద్ సైకిల్స్ లిమిటెడ్, 250 వార్లీ, బొంబాయి.

మేనేజింగ్ ఏజంట్లు:—మెసర్స్ బిర్లా బ్రదర్స్, లిమిటెడ్.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
సేలర్సు ట్రేడింగ్ కంపెనీ, 11, బ్రాడ్వే, మదరాసు.
44, ఆల్లిసాల్ వీధి, తిరువనాపల్లి (కోట్టాయిమ్).

HC. 3810 Tel

హిందుపురంలో ప్లేగు

అసిస్టెంటు డైరెక్టరుగారిరాక

(మా విలేఖరుల వద్దనుండి)

హిందూపురం, అక్టోబరు 9: నిన్నటి దినం మదరాసు అసిస్టెంటు డైరెక్టరు (పబ్లికు హెల్తు - అంటరోగములు) గారైన డా॥ అనంతరావుగారు యిచ్చటికి వచ్చి గోజంతయు హిందూపురము - హెల్తుక్యాంపులను తనిఖీచేసిరి. రాత్రి 7 ఘంటలకు రైల్వే స్టేషనుదగ్గర హెల్తుక్యాంపులో బహిరంగసభ శ్రీకట్టా వెంకటరామయ్యగారి అధ్యక్షతను జరిగినది. అందు శ్రీ అనంతం పిళ్ళెగారు ప్లేగు నివారణ గురించి ఉపన్యాసములలో గత 50 సంవత్సరాలుగా అంటువ్యాధుల గురించి తమ అనుభవములను వివరంగా తెలిపిరి. పురప్రజలు-అధికారులు పాటింపవలసిన విధులను కార్యక్రమమును కూడ శ్రీ పిళ్ళెగారు తెలియజేయుచు యిదివరకు 122 మందికి ప్లేగు తగిలి 83 మంది చనిపోయిరనియు, గతవారమునందే 10 మందికి హిందూపురమున ప్లేగు తగిలినది చూడ రాబోవు చలికాలములో ప్లేగు తీవ్రముగ నష్టలు తోచుచున్నదనియు, రాబోవు సూచనము నుండి వేరుశెనగలకాలను ప్రారంభమవుచున్నదిగాన అంతలోపుగ ప్రజలు అన్నివిధాల పరిశుభ్రతతో పని చేసి ప్లేగును పారద్రోలవలెనని రి.

ప్లేగు (హెల్తు) క్యాంపులలో ప్రజలకు వలసిన వెలుతురు, నీరు మునిసిపాలిటీవారు చేయలేదన్న విషయమై ప్రశ్నోత్తరములు - వాదోపవాదాలు జరిగి అందుకు కమీషనరు, డైరెక్టరుగార్లు తగు సమాధానము నొసగిరి. దాదాపు పురమంతయు వదలివేయబడి యుండియు పురమధ్యలో ఉన్నత పాఠశాల ప్రారంభింపబడినదనియు, అందుకు పురవాసులు చాల వ్యతిరేకముగ నున్నారనియు, చాలమంది తమ బాలురను పాఠశాలకు పంపకున్నారనియు, పాఠశాల వెంటనే మూసివేయవలెను లేదా ఊరి బైట ప్రారంభింపవలెను ప్రశ్నలను సభవారు డైరెక్టరుగారిపై కురిపించిరి. డైరెక్టరుగారు అందుకు ఏమియు కెప్పజాలకపోయిరి. ప్లేగుకేసులు నిత్యము జరుగుచున్నవి. పురమధ్యలోనే హైస్కూలును ప్రారంభించినందుకు పురప్రజల్లో చాల అలజడి కలిగినది. చాలమంది విద్యార్థులు పాఠశాలకు రావడములేదు.

ఎమ్మిగనూరు ప్రదర్శనం

ఎమ్మిగనూరు, అక్టోబరు 8: రాయలసీమ చేనేత సహకార సొసైటీల మహాసభ సంఘకార్యదర్శి, డా॥ సీ. పూరియల్లమందయ్యగారు యీక్రింది విధముగా వ్రాయుచున్నారు:

పై సభ సదర్భంలో జరిగిన ప్రదర్శనమందు యీక్రింది సొసైటీలకు వెండిగిన్నెలు బహూకరింపబడెను. మొదటి బహుమానం: (1) ఫుల్లంపేట సెం 100వ జరిచీరెకు 2 వ బహుమానం: (1) రాయదుర్గం పట్టుచీరెకు. (2) కళ్యాణదుర్గం, పర్టింగు (3) యెమ్మిగనూరు కోటింగు. 3 వ బహుమానము: (1) నారాయణవనం సెం 100 ధోవతులు (2) శాంతికోట పర్టింగు (3) జమ్మలమడుగు చీరెకు (4) ఆదవాని ముడుగు చీరెకు (5) హోసపేట లుంగీ (6) మద్రాసు ప్రాంతియల్ సొసైటీ బెడ్ షీట్సు.

పెరోలు పొడిగింపు

తెనాలి, అక్టోబరు 9: తెనాలి తాలూకా అమృతలూరు వాస్తవ్యులు శ్రీ పలవోలు సీతారామయ్యగారు అస్వస్థతిగా నున్నందున వారి పెరోలు గడువు యీ నెల 16 వరకు పొడిగింపబడినది.

ఆలిండియా కాంగ్రెసు కమిటీ సభ్యులు అమృతలూరు వాస్తవ్యులు శ్రీ శరణు రామస్వామి చౌదరిగారికి ఇబ్బుగా నున్న కారణమున వారి పెరోలు కాలము ఈ నెల 16 వరకు పొడిగింపబడినది.

రాజకీయఖైదీల విడుదల

తెనాలి, అక్టోబరు 9: తెనాలి తాలూకా దుగ్గిరాల వాస్తవ్యులు 1 మిస్కిలి సేరి సూరయ్య, 2 జంపాల సకలేశ్వరరావుగార్లు రైల్వేకేసులో తమకు విధింపబడిన 2 సం॥ల శిక్షను పూర్తిగా అనుభవించి బళ్లారి ఆలీపురం క్యాంపు జైలునుండి విడుదలగాబడి నిన్నటిరోజున తెనాలికివచ్చిరి.

నీలం సంజీవరెడ్డిగారి పెరోలు

అనంతపురం, అక్టోబరు 10: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘ సంయుక్త కార్యదర్శియును, అ. భా. కాం. సంఘసభ్యులను శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఒక నెల పెరోలుపైన ఇచ్చటకు వచ్చియున్నారు.

శ్రీ గదా రఘునాయకులుగారి విడుదల

ఏలూరు, అక్టోబరు 8: 1942 ఆగస్టు అల్లరుల సందర్భమున అరెస్టుకాబడి శిక్షింపబడిన, కొప్పూరు తాలూకా కాంగ్రెసు ప్రముఖులు శ్రీ గదా రఘునాయకులు తమ శిక్షాకాలము పూర్తియగుటచే విడుదల చేయబడి, నేడు ఇంటికి వచ్చారు. శ్రీ రఘునాథులవారు రాష్ట్రకార్యక్రమములో పనిచేయుచున్నారు.

అనంతపురం కళాశాల

వచ్చేయేడు బి. యస్. సి. తరగతులు ప్రారంభం

(మా విలేఖరులవద్దనుండి)

అనంతపురం, అక్టోబరు 10: అనంతపురం కాలేజీలో విద్యార్థులకు కావలసిన్న సీట్లు లేక ఒకటి రెండు సంవత్సరములుగా ఇబ్బందిపడుచుండుట సర్వవిదితము. కు విషయమున స్థానికప్రముఖులను, ప్రజలను, కొంతవరకు ఆందోళన జరిపి కళాశాలలో సంఖ్య హెచ్చింపవలసియు, బి. యస్. సి. మొదలగు కొత్తతరగతులను కూడ ప్రారంభించవలెననియు కోరియుండిరి. ప్రభుత్వమువారుకూడ పరిస్థితులను గమనించి 1945 సంవత్సరమునుండి బి. యస్. సి. తరగతి ప్రారంభించుటకును, ఇంటర్మీడియేటులోని సీట్లనుకూడ కొంతవరకు అధికపరచుటకును యోచించుచున్నట్లు తెలియుచున్నది.

పెన్నేరు ప్రాజెక్టు మహాసభ

అనంతపురం, అక్టోబరు 10: నిరంతర కరువుప్రదేశమగు అనంతపురం ధర్మవరం తాలూకాలు బాగుపడవలెనంటే కడపు క్యాంపులతో సాధ్యపడదు. పెన్నేరుపై ప్రాజెక్టు కట్టించి ఆ తాలూకాలలోని చెరువులు నింపుటయే మార్గము. కనుక తగిన ఆందోళనచేయుటకు ఈ నెల 20 వ తేదీన ధర్మవరం గ్రామములో ఒక మహాసభ జరపుటకు ఏర్పాట్లు జరిగినవి. ఆంధ్ర మహాసభ కార్యదర్శియగు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు అధ్యక్షత వహింతురు.

ప్రజావాణీపత్రికకు న్యూస్‌ప్రింటు

శ్రీకాకుళం, అక్టోబరు 8: శ్రీకాకుళం మ్యూనిసిపల్ కౌన్సిలువారి ప్రత్యేక సమావేశం మున్నటిదినమున వైస్‌చైర్మన్ బ్రబాబాట శంకరనారాయణపట్టిగారి అధ్యక్షతను జరిగెను. ఉత్తరవిశాఖపట్టణపు సోషలిస్టు వారపత్రిక "ప్రజావాణి" ప్రజలకై పాటుపడుచున్నదనియు, అట్టి యీ పత్రికకు ప్రభుత్వంవారు న్యూస్‌ప్రింటు తప్పక యీయవలెననియు దేశక్షేమముగా తీర్మానమును పత్రికాసంపాదకుని పక్షపాతిపై కౌన్సిలువారు గావించిరి.

కాకినాడ ఆంధ్రవైద్య మహాసభ

కాకినాడ, అక్టోబరు 8: 11 వ ఆంధ్ర మెడికల్ కాన్ఫరెన్సు కాకినాడలో 1944 నవంబరు 25, 26 తారీఖులలో డాక్టరు పాలకోడేటి గురుమూర్తిగారి అధ్యక్షతన క్రింద జరుగును. డాక్టరు సర్. సి. ఆర్. రెడ్డిగారు కాన్ఫరెన్సు ప్రారంభోత్సవము జరిపెదరు.

ప. గో. జిల్లా స్థానికసంస్థల ఉద్యోగుల మహాసభ

నిడదవోలు, అక్టోబరు 9: నిన్నమధ్యాహ్నము నిడదవోలు బోర్డు హైస్కూలులో ప. గో. జిల్లా స్థానికసంస్థలఉద్యోగుల మహాసభ జరిగెను. సభకు శ్రీ విశాలి యిచ్చిరామయ్యగారు అధ్యక్షత వహించిరి. ప. గో. జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ గ్రంధి వెంకటరెడ్డినాయుడు, బి.ఏ.బి ఎల్ ఎం. ఎల్. ఏ గారు సభను ప్రారంభించిరి.

చిత్తూరు జిల్లా వైశ్యయువజనమహాసభ

మదనపల్లి, అక్టోబరు 9: మదనపల్లి వైశ్యయువజన సంఘమువారి యాజమాన్యమున నిన్నటిదినం హోప్‌హాలునందు చిత్తూరు జిల్లా వైశ్య యువజనమహాసభ కాళహస్తి వాస్తవ్యులు శ్రీ బచ్చు వెంకటస్వామిశెట్టిగారి అధ్యక్షతను జరిగెను. డాక్టరు డి. సిద్దప్పశెట్టిగారు (పుంగనూరు) వైశ్యపతాకమును ఉచ్ఛ్రయణము గావించిరి.

ఈ క్రిందివారు నూతన కార్యవర్గగ ఎన్నుకోబడిరి: అధ్యక్షుడు: నూతి రాధాకృష్ణయ్యగారు (మదనపల్లి), ఉపాధ్యక్షుడు: ఓరుగంటి రామయ్యశెట్టిగారు (కాళహస్తి), కార్యదర్శి: ఓలేటి వేంకటకృష్ణశెట్టిగారు (మదనపల్లి), సహాయ కార్యదర్శి: మోటా కృష్ణశెట్టిగారు (తిరుపతి), కోశాధికారి: టి. యం. ఆంజనేయులుశెట్టిగారు (మదనపల్లి).

పుల్లంపేటచేనేలవస్త్ర ఉత్పత్తిదారుల సభ

పుల్లంపేట, అక్టోబరు 8: పుల్లంపేట చేనేతవస్త్ర ఉత్పత్తిదారులు తే 6-10-44 దీన శ్రీ శాంతిలింగేశ్వరాలయమున సమావేశమై యిటీవల రాష్ట్రీయ టెక్స్‌టయిల్ కమిషనుగారు ప్రకటించిన ఆర్డరునందు చేనేత వస్త్రముల ప్రాముఖ్యతకు 10% లాభము గర్భయించినందుకు తమ అసమ్మతిని ప్రకటించుచూ, అతి వ్యయప్రయాసలకు లోనై బట్టలు తయారు చేయించి మార్కు వేసులకు ఎసువతి చేయవలసిన పుల్లంపేటవంటి చేనేతకేంద్రములోని చేనేతవస్త్రకారులకు సదరు 10% లాభము చాలదనియు, దానికంటటే కనీసము 15% వైనా హెచ్చింపవలసినదిగా కమిషనరుగారినికోరుచు తీర్మానించిరి. శ్రీ వి. వి. రావు, మెంబరు కడప జిల్లా టెక్స్‌టయిల్ అడ్వయిజరీ కమిటీగా కార్యకర్తత వహించిరి.

వాణి
ఆదరంజి
అక్టోబరు 14 తేదినుండి
దిగువ కేంద్రములలో
బెజవాడ—
మారుతి సినిమా
మచిలీపట్టణము—
మినర్వా టాకీస్
గుంటూరు—
న్యూ బాంబే టాకీస్

జెమిని
తయారుచేసినది..
డైరెక్షన్
B.N. రావు..

రాష్ట్రవార్తలు

(మావిలేఖరుల వద్దనుండి)

యడ్లపల్లి, అక్టోబరు 9: తెనాలి తా॥ యడ్లపల్లి గ్రామంలో శ్రీ కస్తూరిబా మెమోరియల్ క్లబ్బువారి యాజమాన్యమున గాంధీజయంతి సందర్భంలో నూలు వడుకు పోటీలు జరిగినవి. పోటీలలో గెల్చినవారికి రాట్నములు వెండికప్పలు పతకములు బహూకరింపబడెను.

రాజమహేంద్రవరము, అక్టో 8: దానవాయిపేట పార్కులో మునిసిపల్ కౌన్సిలువారు ఏర్పాటుచేసిన రేడియోయొక్క ప్రారంభోత్సవమును తూర్పు గోదావరి జిల్లా కలక్టరు రావు సాహెబు యస్. రాఘవేంద్రరావుగారు నిన్న జరిపిరి.

రేంగి, అక్టో 8: రేంగి దేవస్థానముల డిప్యుటీవు ఆఫీసరు శ్రీ రామినీడి సత్యనారాయణగారికి ఈ గ్రామంనుండి బదిలీ చేసిన సందర్భంలో గ్రామస్థులు నిన్నటి దినం వీడ్కోలు విందుజరిపిరి. వీరి సేవను గొప్పగ ప్రశంసిస్తూ పలువురుపన్యసించిరి.

గోవాడ, అక్టో 9: స్థానిక శ్రీ రాజరాజ నరేంద్ర గ్రంథాలయ వార్షికోత్సవము శ్రీ పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రిగారి అధ్యక్షతమున జయప్రదముగా జరుపబడినది. ఈ సంవత్సరమున గ్రంథాలయ నిర్వహణమునకై యీ క్రిందివారు ఎన్నుకొనబడిరి అధ్యక్షులు శ్రీ పావులూరి వెంకయ్య చౌదరిగారు, ఉపాధ్యక్షులు శ్రీ పావులూరి రాఘవయ్య చౌదరిగారు, కార్యదర్శి శ్రీ పావులూరి ఆనందయ్య చౌదరిగారు.

సూజవీడు, అక్టోబరు 8: శ్రీ రాజావారి హైస్కూలులో, ఇటీవల కొంతకాలము నుండి ఆంధ్రాధ్యాపకులుగా పనిచేసి, నెలలుచున్న సాహిత్య కిరోమణి దురిశేటి వేంకటరామాచార్యులుగారి గౌరవార్థము నిన్నసాయంకాలము స్థానిక విద్యార్థి కాంగ్రెసు కార్యాలయమున, విద్యార్థులు, మిత్రులు అల్పాహారవిందు గావించిరి. అల్పాహారముల అనంతరము జరిగిన సమావేశమునకు హైస్కూలులో గణితోపాధ్యాయులు శ్రీమాన్ నంగరి వెంకటలక్ష్మీనరసింహాచార్యులు బి. ఏ. ఎల్. టి గారు అధ్యక్షత వహించిరి.

తెనాలి, అక్టోబరు 9: తెనాలి హిందీ ప్రేమీమండలి వార్షికోత్సవము నిన్నటి రోజున శ్రీ స్థానం నరసింహారావుగారి అధ్యక్షతను జరిగినది. ఈ క్రిందివారు నూతన కార్యవర్గముగా ఎన్నుకోబడిరి అధ్యక్షులు శ్రీ బొట్టారి చంద్రయ్య, ఉపాధ్యక్షులు శ్రీ గుంటూరు రాజ్యేశ్వరరావు తిప్పరమల్లు శ్రీయులు ప్రధాన కార్యదర్శి శ్రీ రామసేవా నారాయణ సహాయ కార్యదర్శి కోశాధికారి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మగార్లు.

వేనకువేలమంది బ్రతికి బైటపడ్డారు!

మీరుమాత్రం యెందుకు కాగూడదు?

దగ్గు, ఉబ్బసము, క్షయ, క్షీణవాతంతో బాధపడిన వేనకువేలమంది రోగులు ఈ అద్భుతమైన టానిక్ సకాలములో వాడి మృత్యుముఖమునుండి తప్పుకొనియున్నారు. కరిం కురంగు లేహ్యం (Black Monkey Extract) పునర్యౌవన దాయకమగు గుణములకు ప్రసిద్ధిగాంచిన నల్లకోతియొక్క ముఖ్యాగ్రందుడు, ముఖ్యావయవములన్నింటి శుద్ధియుగా తయారుచేయబడినది. అలసట్టము కాకముందే, వ్యాధి ముంచుకరవక్క రోగిని నిరాశస్థితికి తీసికొని పోకముందే, యీ టానిక్ వాడి తమ్ము తాము కాపాడుకొనుడు.

కే. పి. కుమారా కరూర్ ఖరీదు పౌ॥ 1-కి 4/-లు. ప్యాకింగ్ పోస్టేజీవేరు. వి. పి. ఆర్డర్లు వెంటనే గమనింపబడును. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

వైద్యాచారియర్.

Bharatha Vaidya Sala, (Regd.)
CHALAKUDY A. O. & P. O. COCHIN STATE.

చెవ్రలెట్ ట్రక్కులు

మీ అభిమానపాత్రమైన ట్రక్కు....నమ్మకముగా పనిచేయు మితవ్యయముగల చెవ్రలెట్....జనరల్ మోటార్సు ఇండియా లిమిటెడ్‌వారిచే నిర్మింపబడినది....గవర్నమెంటు కంట్రోలు ధరలకు....కేవలము చేసిస్ గాగాని, లేదా టార్పాలిన్ టాపుతో 3 టన్నుల బాడీతోగాని యిపుడు తిరిగి లభించుచున్నవి.

ప్రావిన్షియల్ మోటార్ ట్రాన్సుపోర్టు కంట్రోలరుగారికి దరఖాస్తులు సమర్పించి సివిలియన్ ఫారములకు, అత్యావసరమయిన సరకులకును, లేదా ప్రయాణీకులను మోసికొనిపోవుటకును, ఈ చెవ్రలెట్ ట్రక్కులు విడుదలచేయబడును.

చెవ్రలెట్ విడిభాగాలుకూడ కంట్రోలుధరలకు దొరకును...
వివరములకుగాను, సమీపమునగల చెవ్రలెట్ డీలరును చూడుడు.

జనరల్ మోటార్సు యిండియా లిమిటెడ్
పో. బా. 39—బొంబాయి.

గుణమేచెప్పగలదు

గర్భాశయరోగనివారిణి
ఈశ్వరఫార్మసీ, మద్రాసు

HEWLETT'S

హ్యూలెట్సు మిక్చర
ఎల్లప్పుడు
అజీర్ణము
కడుపులోని
వ్యాధులకు
ఏవయస్సునైనను
నిరపాయకరమైనది.
70ఏండ్లకుపైగా పేరొందినది
K. 23
కెమిస్టులందరివద్దను, బజార్లలోను దొరకును.

హోమోపతి పరీక్షలు

మా కాలేజీలో మనుష్య జంతువైద్యములు, నేర్పబడును. ప్రైవేటుగా చదివి పరీక్షకు కట్టవచ్చును. పూర్తి వివరములకు 4 అణాలు తపాలాచీటి పంపుము.

హోమోపతి మెడికల్ కాలేజి,
కింతాడికోట పోస్టు,
గోదావరి S. O. విశాఖపట్నం జిల్లా.

వారక్కడ ఉన్నారు

ఒక్క తుపాకి కాల్పుకూడా లేకుండా మహారాష్ట్ర సైనికులకు జర్మనుల లొంగుబాటు

ఇటీలీ రంగంలోని అట్టము సైన్యంలో వున్న ఒక మహారాష్ట్ర గస్తీదళానికి ఒక జర్మన్ సైనికోద్యోగి, తోమ్మిదుమంది ఇతర సైనికులు లొంగిపోయిన విచిత్ర కథ: మహారాష్ట్ర దళంలో ఒక జమాదారు, పదిమంది సైనికులు మాత్రం వున్నారు.

జర్మనులు ఒక బలిష్ఠ స్థానంలో వున్నారు. మహారాష్ట్రదళం నాయకుడు కాపిటాన్ యువెల్. షోలాపూరు జిల్లా వాసి. ఇరువు పక్షాలు వేసే జర్మను స్థానాన్ని చుట్టుముట్టాడు. ఇది పట్టపగలు జరిగింది. బలమైన తుపాకులతో ఒక సైనికుని ముందుకు పంపాడు. జర్మనులు అకస్మాత్తుగా వున్నంగున లొంగిపోయారు. వారు ఈ గస్తీదళానికి లొంగిపోయారు.

ఈ జర్మనులను ఖయిదీలుగా తీసుకు వచ్చేటప్పుడు 300 మంది ఇటాలియన్ స్త్రీ పురుషులు వెంటపడి, జర్మనులను అవహేళన చేస్తూవచ్చారు.

మీరు భారతసైన్యంలో చేరదల్చుకుంటే, ఏ రిక్రూటింగు ఆఫీసులోనయినా వివరాలను తెలుసుకోవచ్చు. 5

'జిన్నామూర్ఖత్వానికి చరమదశ రాలేదు'

సి. ఆర్. ప్రసంగం

చెన్నపురి, అక్టోబరు 12: మెలికలుతిరిగే పాములాగా, పరిగెత్తే పులిలాగా, ఏపుగా ఎదుగుతూ వచ్చే గుమ్మడిపిల్లలాగా పటుతోపటానికి తొరకకుండా, చూడటానికి కనిపించకుండా, కొలవటానికి అందకుండా, జిన్నాగారి కోర్కెలు రోజురోజుకు పెరిగిపోతున్నయి జిన్నాగారు ఇల్లాగే మొండిగా వుండి, ఈ మూర్ఖత్వం ఇలాగే పేరుకుపోయి కరుడు కడితే అతనిగేర మున్నూర్తుగా రాసిపెట్టిందే మెరవటిరోజుల్లో అనిని యందుండి గౌరవంకొద్దీ వూరుకున్నా పోనుపోను అతని మనుష్యుడే, అతని అనుయాయులే అతన్ని కాదంటారు. ఆవూహలలోకి ఎక్కితే అది చకచక పనిచేస్తుంది. అతన్ని తప్పించి అతనిగడ్డెపై ఇంకోణ్ణి కూర్చోపెట్టగలరు. ఆ చరమదశ ఇంకా రాలేదు. అది వచ్చేసిందని మనం సంతృప్తిపడి వూరుకోరాదు' అని శ్రీ సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం లయోలా కాలేజీలో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ సి. రాజగోపాలాచారిగారు మాట్లాడుతూ ఈ విధంగా చెప్పారు: మీకు కనిపించిన ముస్లిం విద్యార్థులల్లా జిన్నాగారి వైఖరి ఎంత సబబుగావుందో మెల్లిగా అడిగి తెలుసుకోండి మీ పొరాట్లో ఎంత శ్రద్ధవహిస్తారో ముస్లీలను అంతేగూడా అంత శ్రద్ధవహించండి. జిన్నాగారి పని అయిపోయిందనీ, ఇక కొత్తనాయకులతో బేరాలు సాగించాలనీ అన్నవుడే అనరాదు. ఆతనిమూర్ఖత్వానికి చరమదశ రానివ్వండి. మలబారుకోడమీద వాస్తవ్యధం జరిగింది. ప్రజానిర్ణయం కూడదనీ, ముస్లింలు అధికంగా లేని ప్రాంతాలు గూడా తనకివ్వాలనీ జిన్నాపట్టు అది కూడదని గాంధీజీ అంటాడు. ఇక లాభంలేదు అని అనుకొనే దాకా గాంధీజీ జిన్నా తలుపు తట్టుతూనే వుంటాడు.

ముస్లింలకు ఇదుగో మీకు నాయకుడు అని కొత్తనాయకుణ్ణి చూపించటం బ్రిటిషువాళ్లు డా॥ ఖరేను, డా॥ అంబేద్కర్‌ను మన నాయకులుగా రుద్దినట్లే వుంటుంది. గాంధీగారు మీకు నాయకుడుగాడు. ఇంకోణ్ణి వెతుక్కోండి అని బ్రిటిషు అన్నట్లు వుంటుంది. జర్మనీవచ్చి చస్తే మీకుగద్దు మేంచెప్పిన నాయకుణ్ణి వరించండి అని అన్నట్లు వుంటుంది. ప్రజలు తమ నాయకుణ్ణి, తమ ప్రభుత్వాన్ని తామే నిర్ణయించుకోవాలి. అదే ప్రజాస్వామ్యం జిన్నా మొండిగా వుంటూంటే ఇక మనకు మోక్షం లేదా అని యువకులు గట్టిగా అనుకోవలసిందే. అది న్యాయం గూడా. ప్రపంచంలో సరకులే ఎక్కువమంది వున్నారు. ముస్లింలు పిచ్చివాళ్లుకారు. మూర్ఖంగా వుంటే జిన్నాను వాళ్లే వదలెయ్యగలరు. న్యాయమైన మా ప్రతిపాదనను జిన్నాగాని ఆయన స్థానంలో వచ్చేవారెవ్వరుగాని ఇవాళ గాకపోతే రేపైనా అంగీకరించవలసిందే.

కరువువిచారణ సంఘం

అధికారేతరుల సాక్ష్యం

మదరాసు, అక్టోబరు 11: ఆహారపదార్థాలు స్థిరంగా పరిష్కరించుట, తగినంత ఆహారపదార్థాలు సేకరించుట, పనులు కల్పించుటనుగూర్చి నేడు కరువువిచారణ సంఘంవారు చర్చించిరి. రాష్ట్రీయ ఆహార సలహాసంఘం తరపున సర్ పి. టి. రాజు గారు, జనాబు అబ్దుల్ హమీదుఖానుగారు, సాక్ష్యమొసంగిరి. రాష్ట్రంలో యింకా ఎక్కువ పండించుటకు అవకాశం గలదని వారు దెలిపిరి.

ఈరాష్ట్రానికి కావలసిన బియ్యంలో లోటు పూర్తిచేయుటకు యితర రాష్ట్రాల నుండి సరకు తెప్పించాలనియు, గ్రామసీమలందు గూడ రేషనింగు అమలు జరపాలనియు, పాలు, నెయ్యి, కొయగూరల వంటి యితర ఆహారపదార్థాల ధరలకూడ కంట్రోలు చేయాలనియు హమీదుఖాను గారు తెలిపిరి.

మధ్యాహ్నం ఆర్. సూర్యనారాయణ రావుగారు పీపుల్సు ఫుడ్ కౌన్సిలు తరపున సాక్ష్యం తెలిపిరి. రాష్ట్రమంతకు ఒకే విధమగు రేషనుపద్ధతి యుండాలని వారు తెలిపిరి. దత్తమండలాలలో నిరుటి కరువు సహాయకార్యముల గూర్చి, ఫామినుకోడు సవరించుట గూర్చి వారు తెలిపిరి.

తర్వాత అడ్వైజరు సర్ హ్యూహూడు గారితో కమిషనువారు చర్చించిరి.

రాష్ట్రీయ ఆహారసలహా సంఘం తరపున సర్. పి. టి. రాజన్, అబ్దుల్ హమీద్ ఖాన్ గారలు నేడు కరువువిచారణ సంఘం వారియెదుట సాక్ష్యమిచ్చిరి. రాష్ట్రంలోకి ఇతర ప్రాంతాలనుంచి బియ్యం, ఆహారపదార్థాలు దిగుమతి చేయించవలెననీ, రేషనింగు ఇంకా హెచ్చు ప్రాంతాలకు అమలుపరచవలెననీ వారు చెప్పారు

మదరాసు, అక్టోబరు 11: దక్షిణసైన్యం అధికారులు ఇటు ప్రకటించిరి:— మిలిటరీ కోర్టువారు రాణిపేటలో సివిలియనులను కొట్టి, సివిలు ఆస్తులను నష్టపెట్టిన కొందరు సిపాయీలకు శిక్షలువేసిరి. ఒకనికి 2 సం॥ కఠినశిక్ష, మరి యిద్దరికి 6 నెలలు శిక్ష విధించబడెను.

గోధుమల రేషనింగు

22 తేదీనుండి మదరాసులో అమలు జరుగును

మదరాసు, అక్టోబరు 11: సివిలు సప్లయిసు కమిషనరు ఎ. ఎఫ్. డిక్సనుగారు యిట్లు ప్రకటించుచున్నారు:—

ఇండియా అంతటిలో బియ్యం తక్కువగ నున్నవి. విదేశాలనుండి తెప్పించి లోటు పూర్తిచేయ వీలుకేదు గోధుమలు సమృద్ధిగనున్నవి. విదేశాల నుండిగూడ ఎక్కువ రాగలవు కావున బియ్యం వాడుకొనే వారు, కొంచెం గోధుమలుకూడ వాడుట అవసరం. కనుక యీనెల 22 వ తేదీనుండి మదరాసులో గోధుమల రేషనింగు అమలు జరుపనిశ్చయించబడెను. ఇతర రేషనింగు ప్రాంతాలలో సరకు రాగానే ప్రారంభించబడును.

గోధుమలు రేషనుపద్ధతిలో ఎంచబడి యికముందు రేషను దుకాణాలలోనే విక్రయించబడును. కార్డుగలవారు తనరేషనులో 1/8 వ భాగము గోధుమలు, మిగిలినది బియ్యం కొనుక్కోవచ్చును. గోధుమలు కొన్నా కొనకపోయినా బియ్యం మాత్రం 7/8 వంతే యివ్వబడును స్వంతి బియ్యం తెప్పించుకొనుచు ధూస్వాములు గూడ తమ రేషనులో 1/8 వంతు గోధుమలు కొనుక్కోవచ్చును.

గోధుమలే ఆహారంగా నుపయోగించు అలవాటుగలవారు పూర్తిరేషను గోధుమలే కొనవచ్చును. గోధుమలు ఎక్కువగ దిగుమతి అయి పుష్కలంగా నిలవగలవారు తా ఎక్కువ గోధుమలు కొనుటకు అవకాశమివ్వబడును.

సంబారాగోధుమలు వస్తే అతిమాత్ర వ్యాధిగలవారికే ప్రత్యేకించబడును వైద్యుని సర్టిఫికేటుపై సంబారాగోధుమలు కొనుటకు పెర్మిటులు సిటీరేషనింగుఆఫీసరు ఒసంగును.

గోధుమలు బియ్యం కూడా ఆహారంగా నుపయోగించినచో ఎక్కువ ఆరోగ్యకరముగా నుండును.

సంటలస్థితి—ఆహారం నిలవ

ప్రభుత్వవారి ప్రకటనలో సెప్టెంబరు 30 వ తేదీతో అంతమయ్యే పక్షమునందు వానలు కురిసిన వనియు, దత్తమండలములలో పంటలకు అనుకూలంగా నుందనియు తెలిపిరి. బియ్యం నిలువస్థితిలో ఏమి మార్పులేదనియు, రేషనుకై నిలువ సరకు కొన్నిచోట్ల తగ్గిందేగాని హెచ్చుటకు వీలు లేకపోయిందనియు తెలిపిరి. పప్పులు గోధుమలస్థితి బాగుంది. ఈపక్షంలో 1770 టన్ బియ్యం, 1987 టన్ జొన్నలు వచ్చి రాష్ట్రంలోకి దిగుమతి చేయబడెను. సంస్థానములకు 2800 టన్నులబియ్యం యీ రాష్ట్రంనుండి ఎగుమతి చేయబడెను.

ముష్టిని నిషేధించుచట్టం

చెన్నరాష్ట్రంలో మదరాసులోనే గాక, యితర ప్రాంతాలలోగూడ బిచ్చపెత్తటను నివారించుటకు ప్రభుత్వంవారొక చట్టమును ప్రచురించిరి. ప్రస్తుతం మదరాసు సిటీపోలీసు చట్టం సవరణల ప్రకారం అట్టి అవకాశం మదరాసులో గలదు. ఇతరచోట్ల బిచ్చగాండ్రను పట్టి వసతిగృహాలలో నుంచుటకు చట్టాధికారం లేదు. కనుక యీ చట్టం చేయబడినదని తెలుపబడెను. డిశంబరు 24 తేదీలోగా దీనికి ఆక్షేపణలు ప్రభుత్వంవారికి తెలుపుకోవచ్చు.

నెలకు 1000 పశువులు కావాలి

పశువులస్థితి విచారణసభ (రిజియనలు కన్సర్వేస్సు) చెన్నరాష్ట్రము సంస్థానముల ప్రతినిధులతో ది. బ. సి. పి కరుణాకర మీనను గారి అధ్యక్షతను 10 వ తేదీన జరిగెను. ఇండియా అంతటనుగల పశువులసంఖ్యలు గైకొని పరిస్థితులు గ్రోడీకరించుట నవంబరుమాసంలో జరుగును. అంతవరకు యీ సభవారు తాత్కాలిక సూచనలు మాత్రం చేయగలరు. నెలకు యీ రాష్ట్రానికి 1000 పశువులను తెప్పించవలెననియు 200 పశువులను కొచిను తిరువాంకూరులకు ఎగుమతి చేయాలనియు సభవారు తీర్మానించిరి.

రిసీవరుల నియామకం

కోర్టులందు రిసీవరులను నియమించు నిబంధనలను ప్రభుత్వంవారు సవరించిరి. క్రొత్త నిబంధనల ప్రకారం 10 మంది అడ్వకేట్లు ఒక పేనలుగా ఎంచబడుదురు. వారిలోని వారే అవసరం వచ్చినపుడు రిసీవరులుగ నియమింపబడుదురు. నియమింపబడగనే రిసీవరు రూ 500 ధరావతు కట్టాలి.

రిజర్వుబ్యాంకు గవర్నరు సర్ సి. దేశముఖుగారు నిన్న సాయంకాలం గోఖలే హాలులో పేరు బ్రోకరులు, బ్యాంకరులు వ్యాపారస్థులతో విందారగించి.

భయంకరాచారిపై కేసు

మదరాసు, అక్టోబరు 11: ప్రతివాది భయంకర వెంకటాచారిగారిని (సార్లకోట) డిటెంషను క్రిమినల్ రెఫరెన్సు 3 (1) (బి) ప్రకారం నిర్బంధించుటకు ఉత్తరువులు చేయగా ఆతడు తప్పించుకొని తిరుగుచున్నాడని ప్రభుత్వంవారికి తెలిసెను. నుక ఆతడు అక్టోబరు 30 తేదీ లోగా హైదరాబాదు సబుడివిజనలు మేజస్ట్రేటు కోర్టులో హాజరు కావాలని యిప్పుడు ఉత్తరవుచేయబడినది. డిటెంషను ఉత్తరువు ఆగస్టు 21 న జారీ చేయబడెను.

అ ది ఆ ంధ్రు లు వే రు జా తి కా రు

'మతాలు మారటం మాన్పించాలి'

నెల్లూరుజిల్లా ఆదిఆంధ్ర మహాసభ అధ్యక్షుని హెచ్చరిక

నెల్లూరు, అక్టోబరు 10: 'ఆది ఆంధ్రులు దినచర్యలో, ఆచార వ్యవహారాలలో పూర్తిగా హిందూ పద్ధతులనే అవలంబిస్తారు. అందువల్ల వాళ్లు వేరుజాతి అనే కొత్తసిద్ధాంతం తలలకెక్కటం ఏమో గాని ఇష్టం లేదు పద్ధతి అబద్ధం. పైగా ఎబ్బెట్టుగా వుంది. క్రైస్తవ మిషనరీలు చదువు వచ్చినవారిని ఇతర తరగతులను విడిచి, చదువురాకపోయినే లేమలతంలోకి మార్చుటకే ప్రజలను అంటెయ్యాలి' అని శ్రీ కె. సంజీవయ్యగారు పనంలో జరిగిన నెల్లూరుజిల్లా ఆదిఆంధ్ర ప్రథమ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ చెప్పారు. అధ్యాయిజరు స్ట్రాతీగారు సభను ప్రారంభించారు. సన్మానసంఘాధ్యక్షులు టి. జియ్యరుదాసుగారు మాదిగలకు వుద్యోగాలలో న్యాయం చెయ్యాలని కోరారు.

అధ్యక్షప్రసంగం

శ్రీ కె సంజీవకామత్ గారు అధ్యక్షోపన్యాసంలో ఈవిధంగా చెప్పారు: ఆది ఆంధ్రులతోడి పరిచయం నాకు ఈనాటిదికాదు. మద్రాసులో 1930 నంచీ మీ కష్టసుఖాలు బాగా తెలుసుకున్నవాణ్ణి ముఖ్యంగా బయటివారికంటే మీకు బాగు పడాలంటే మిమ్మల్ని గురించి మీరే శ్రద్ధ వహించాలి. మీ కులానికై మీరు సేవ చెయ్యాలి. బయటివారు చేస్తే కొంచెం అహంకారంతో చేస్తారు. హరిజనసేవక సంఘం వారు స్కూలర్ షిప్పులూ, హాస్టళ్లూ ఏర్పరచటంకంటె హరిజనుల సామాన్యజనాభ్యుదయానికి కృషి చేస్తే చాలా ప్రయోజనం వుంటుంది. మహత్ముడు 'రిధి' కనుక్కోకన్న ప్రచారంగా పనిచేస్తే ఇంకా లాభం వుండగలదు.

ఆది ఆంధ్రులు వేరుజాతి అన్నమాట శుద్ధ అబద్ధం. మొదటినుంచీ గూడా హైందవ ఋషులు, హైందవ సంస్కర్తలు నిమ్నజాతులను వుద్ధరించుటకే తోడ్పడుచుండిరి. పండరిపురంలో ఒక నిమ్నజాతీయుణ్ణే దైవముగా పూజించుచున్నారు. మైసూరులోను, ఇతరచోట్లనూ సంవత్సరములో కొన్నిరోజులు మీకు ఆలయములు తెరచియే యుంచెదరు. రామానుజులవారు, శంకరాచార్యులవారు హరిజన సంస్కర్తలైరి. నందనార్ను హైందవులందరూ గొప్పభక్తునిగా పూజించునది జగద్విదితమే. ఎప్పుడో ఆర్యులనాటిమాట యేవ రెరుగుదురూ? యిప్పుడు మటుకు ఆదిఆంధ్రులు ప్రత్యేక జాతివారనీ, వేరుజాతివారనీ అనటంలో అర్థంకాని, నిజంకాని లేదు. మన పూర్వులు జాతుల సమ్మేళనమునకై తోడ్పడిరికాని ఐరోపా, అమెరికా, ఆఫ్రికాఖండములందువలె బానిసలుగ చేసిగాని అంతముచేయుటగాని చెయ్యలేదు. అప్పుడు మిమ్ములను విడిగా వుంచినది ఆర్య సంస్కృతి చెడిపోకుండ నుంచుటకే.

క్రైస్తవ ప్రచారకుల ఖండన

ఈక్రైస్తవ ప్రచారకులు చేయుచుండగములు మితిమీరుచున్నవి. వారు ధ్రువపెట్టు ప్రేరణలు విధిమము గొల్పుచున్నవి. చదువుకొన్నవారికి నచ్చజెప్పచేతనైనవారిని తమ మతమునకు తిప్పకొనగల ధైర్యము వారికి లేదు. నిజమైన మతప్రచారమే వారి సంకల్పమైనట్లు లేదు. ఇంతమందికి మతం ఇప్పించామని గొప్ప చెప్పకోవటానికి అమాయకులైన ఆది ఆంధ్రులదరి చేరి వారికి మతం ఇప్పిస్తున్నారు. మతంమారటంవల్ల మీకష్టాలు హెచ్చుతాయేగాని తగ్గవు. మీలోమీరే కట్టుకట్టి ఈ మతంమార్పు మాన్పించాలి. వచ్చే 25 ఏండ్లలో హిందూమతంలోని ఈ సమస్య పరిష్కార మైపోవచ్చును. తిరువాలకూరు దేవాలయ ప్రవేశచట్టము వంటి చట్టములు ఆది ఆంధ్రులకు తిరిగి హైందవ మతమందు శ్రద్ధాసక్తుల కొనిరాగలవు.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 12:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిటో ఆఫీసువెల 56-0-0. 57-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాంటి 500 పౌను గంటి) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుమిల్లర్ సేల్సుటాక్సుతో సహా 142 0-0 143-0-0 ఇంకాయునూనె 38 పౌను గంటబ్బా 1 కి 18-0-9 కొబ్బరికాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0-150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు వెల్లరు పర్ ఇంగ్లీషు కాంటి 500 పౌనుంగలది 11 వ రకం 175-0-0

చక్కెర: కాన్పురు 47-1-6 47-15-6 బంగాలు, మెంటి: నవరకం 1 కి (చిల్లరరకం) 45-8-0 పెట్టుబంగారు తులం 68 0-0. సీమపెంటి తులము 100 కి (రెడి) 124-0-0 తులం పెంటి 1 కి 1-5-0.

సేల్సుటాక్సు, ప్రత్యేకం

అ స్త్ర కి ము

సౌత్ యిండియా సర్కిలులో వివిధ ముఖ్యమైన ఆర్మీ కాల్వేరీ, సబ్ & ట్రాన్సిట్ డిపోలపద్దనున్న భోజనం, పాలడబ్బాలతో సహా షుమారు 25 టన్నుల టిన్ ప్లేటులు తుక్కు, మద్రాసు, బెంగళూరు, విశాఖపట్నం, కొచ్చిన్ డిపోలలో పక్షమున కొకసారియునూ, యితర డిపోలలో మాసమున కొకసారియునూ, క్రమము తప్పకుండ కొని తీసికొనిపోవుటకు, సీలువేసిన కవర్లలో ఆఫర్లు కోరబడుచున్నవి. ధరలు వురువులకున్ను, తూకమునకున్ను, రెండిటికినీ తెలుపవలెను. టెండరు ఫారములు, వివరములు, కంట్రోలర్ ఆఫ్ సప్లయిస్ (డిస్పోజల్స్) వారివద్దనుండి పొందవచ్చును. ఒక్కొక టెండరు ఫారము ఖరీదు రు 2/- లు. సీలు కవర్లపైన "Rate Contract - Food and Milk Tins" అని వ్రాసి పదరు టెండర్లు 25-10-1944 లోగా అందునట్లు పంపవలెను.

M. P. Pai, I. C. S.
CONTROLLER OF SUPPLIES (DISPOSALS),
SOUTH INDIA CIRCLE,
6A, General Patters Road,
Mount Road, Madras.

చిత్రకోట్ ఆస్తమా స్పెసిఫిక్

పూర్ణిమనాడు 31—10—44 తీసికుంటే ఒక మోతాదులో కాళ్వరంగా ఉబ్బసవ్యాధి పోవును. వెంటనే వ్రాసి తెప్పించుకొనండి.

Kr. BADRINATH SINGH,
Shubh Chintak Karya'aya,
Chitrakot Dist. Banda.

ఆల్ యిండియా విద్వత్సమ్మేళన పరీక్షలు

పై సంస్థ ఆయుర్వేద డిప్లోమాలు విశారద, భూషణ రత్న, శిరోమణి, శాస్త్రి, మొదలగునవి పరీక్షలకు వచ్చిగాని, ప్రైవేటుగా కట్టుకొనిగాని పొందవచ్చును వివరములకు 0-1-0 స్టాంపుబిల్ల పంపవలెను.

డాక్టరు యం. సూర్యనారాయణ, గుప్తి, R. S. అనంతపురము (జిల్లా)

ఆంధ్ర సర్వస్వము

మూగంటి బాపినీడు,
గారిచే సంపాదితము
యం. ఎస్సి., బి. ఎస్సి., (ఎక్సెల్) యం. ఎల్. ఎ.

కొన్ని పరిస్థితులవల్ల, ఆంధ్రసర్వస్వము వెల రు. 8 నుంచి రు. 10 హెచ్చింపవలసి వచ్చెను.

విశాలాంధ్ర పబ్లిషర్సు,
5, మోబీకేసుపోడ్డు,
రాయపేట, :: మదరాసు.

ఒక హిమాలయ మూలిక

మూలవ్యాధిని గుణపరచుటలో 100 ఏండ్లనుండి ప్రసిద్ధిచెందినది. 31-10-44 (పూర్ణిమ)నాడు దీనిని ఒకసారి సేవించినచో తప్పక గుణము కలుగును. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరుపవలెను.

SRI SIDHBABA SEWA ASHRAMAM,
Nagora (jubbalpore).

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వచ్చేసంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వచ్చే కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదోవచ్చే పువ్వుయొక్క పేరూ వ్రాసిపంపండి. అంతే. ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో కలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధీ, సతీసుతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లీగిండ్లీ, భూమీలేక ఆస్తివలని సుఖము, ఎవరితో నైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగా నైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరినతేదీ లగాయతూ వచ్చే సంవత్సరంలోపల ఘటిల్లే వాటినీ వివరంగా ఆనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షచేయవలసినే తెలుస్తుంది మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పనిరుజువుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-91)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullunder City

ప్రజలు కోరు చౌకబేరము

పవ్రి చీట్ల పేకలు

ప్రజలు కోరడమే కాదు....వారికి అవసరంగూడ. వారు తప్పకుండ తీసుకుంటారు. మీరు వాటిని ప్రజలకు అమ్మకపోతే, మరియొకరు అమ్ముతారు. అందువల్ల పవ్రి చీట్ల పేకలను యెందుకు స్టాపులో పెట్టుకొనగూడదు.

గవర్నమెంటు కంట్రోలు ధరలు

రీగల్ 1551 బ్రాండు	పేక 1-కి	రు. 2 0 0
సూపర్ 1441 ,,	,, ,,	రు. 1 10 0
కింగ్స్ 1661 ,,	,, ,,	రు. 1 8 0
కింగ్ 815 ,,	,, ,,	రు. 1 0 0

ఇంకా అనేక యితర రకాలు కలవు.

సౌత్ యిండియాకు సోల్ యేజంట్లు:

విజయకార్పొరేషన్, లక్ష్మీ బిల్డింగు,
సర్ ఫిరోజిషా మెహతారోడ్, బొంబాయి.

బ్రాంచీలు:

మద్రాసు	కొచ్చిన్
117, ఆర్మీనియన్ వీధి, జి. టి.	మట్టంచేరి.
కలకత్తా	కోయంబత్తూరు
నెం. 1, రమ్జన్ బిల్డింగు, క్లయవువీధి.	కొచ్చిన్‌హౌస్, అవనాషిరోడ్డు.

డిపోలు: బెంగుళూరు 93, మైసూరోడ్డు. కళాస్ పాలయం.



'P. S. G.'

ఉత్తమమైన పనిముట్లు

ఇప్పటికాలపు పనులకు తగినట్లు తయారుచేయబడినవి.

'P. S. G.' వారి పనిముట్లు, నాణ్యమైనవి. చాలకాలము పని చేయును.

వీటిధరలు చాల సరసమైనవి.

వివరములకు: —

పి. ఎస్. జి. అండ్ సన్సు ఫాక్టరీ ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్,
పీలమేడు :: కోయంబత్తూరు.

PASSING SHOW

మీ ఆరోగ్యంకోసం
ప్యాసింగ్ షో
వాడండి

ప్యాసింగ్ షో సిగరెట్లు శ్రేష్ఠమైన టానిక్. అలసిన నరములను సేదదీర్చి ఆరోగ్యమును చక్కబరచును. అని వాడితే పొగపీల్చే ఆనందం అధికంగా అనుభవించెదరు.

ప్యాసింగ్ షో
10 సిగరెట్లు 2½ అణాలు.

PS/81

Printed, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Parisa Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras.